ఇజ్రాయిల్ - పాలస్తీనా అంతర్జాతీయ న్యాయస్థాన తీర్పును పాటించాలి

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : ఇజ్రాయిల్ - పాలస్తీనా అంతర్జాతీయ న్యాయస్థానా తీర్పును పాటించాలని మరణ హెూమాన్ని ఆపాలని కోరుతూ ఆదివారం భారత నాస్తిక సమాజం ఆధ్వర్యంలో జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద ఇరాన్‌లో మహిళలు చేస్తున్న పోరాటానికి మద్దతుగా పాలస్తీనా (గాజా) పైన ఇజ్రాయిల్ జరుపు తున్న దాడులకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భారత నాస్తిక సమాజం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కన్వీనర్ టి శ్రీరామ్మూర్తి మాట్లాడుతూ అంతర్జాతీయ న్యాయస్థానం ఇచ్చిన తీర్పును ఇజ్రాయిల్ పాటించాలని, మూడు నెలలుగా గాజా పాలస్తినా పై జరుపుతున్న మారణ హెూమం ఆపాలని, బడి పిల్లలు, ఆసుపత్రిల మీద బజారులో జన సంద్రం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో దాడులు చేయడం ద్వారా వందలాది మంది మరణించారన్నారు. పాలస్తినాలోని హమాస్ సంస్థ కూడా చాలా మంది బందీలుగా తీసు కుందని, దక్షిణాఫ్రికా అంతర్జాతీయ న్యాయ స్థానంలో గత వారంలో వేసిన పిటిషన్ మీద అంతర్జాతీయ న్యాయస్థానం ఒక తీర్పు మొన్న విడుదల చేసిందన్నారు. ఇజ్రాయిల్ వెంటనే కాల్పులు విరమణ పాటించాలని, ఏ రకంగానూ దాడులు చేయ కూడదని, వాళ్ళ వద్ద ఉన్న ఖైదీలను అందరిని విడుదల చేయా లన్నారు. భారత నాస్తిక సమాజం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ సభ్యులు శ్యామల మాట్లాడుతూ ప్రస్తుతం ఇరాన్‌లో మహిళలు పై జరుగుతున్న మారణ కాండకి వ్యతి రేకంగా ఇక్కడ తాము మద్దతును ఇస్తున్నామని అన్నారు. మతం పేరుతో స్త్రీలపై, చిన్న పిల్లలపై ప్రభుత్వం అధికారికంగా నిబంధనలు విధించి వారి జీవించే స్వేచ్ఛకు భంగం కలిగిస్తుందని అన్నారు. మతం నుండి మానవత్వాన్ని కాపాడుకుందామని పిలుపునిచ్చారు. వైజాగ్ స్టీల్ ప్లాంటును ప్రైవేటుపరం చేస్తున్న క్రమంలో వైజాగ్ స్టీల్ ప్లాంట్ వ్యతిరేక పోరాట కమిటీ నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలకు మద్దతుగా వారు చేస్తున్న దీక్షలకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో భారత నాస్తిక సమాజం కేంద్ర కమిటీ కన్వీనర్ మురళి, జాతీయ కమిటీ సభ్యులు చార్వాక, రషీద్, కర్రి మల్లేశం, తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ ఉప్పులేటి నరేష్, రెండు తెలుగు రాష్ట్రాల కమిటీ సభ్యులు బోసు బాబు, సాంబన్న, నూకరాజు, శ్రీరాములు, విజ్ఞానంద్ పాల్గొన్నారు.

నూతన తహశీల్దార్ కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర - పెదగంట్యాడ : ప్రభుత్వం నిధులు, దాతల సహాయంతో ఆధునికీకరణ పనులు పూర్తి చేసుకున్న పెదగంట్యాడ తహశీల్దార్ కార్యాలయం ఆధునిక హంగులు, అదనపు వసతులతో అందుబాటులోకి వచ్చింది. పనులు పూర్తైన నేపథ్యంలో గాజువాక నియోకవర్గ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లి ఖార్జున, జాయింట్ కలెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్ చేతుల మీదుగా ఆదివారం లాంఛనంగా ప్రారంభించి అందు బాటులోకి తీసుకొచ్చారు. అధికారులు, ప్రజా ప్రతినిధుల సమష్టి కృషి ఉంటే అభివృద్ధి ఫలాలు సాధ్యమవుతాయని జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున పేర్కొన్నారు. కార్యాలయ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఆయన ఈ మేరకు మాట్లాడారు. పనులు చేపడతామని స్థానిక అధికారులు తెలిపిన వెంటనే రూ.5 లక్షలు మంజూరు చేశామని గుర్తు చేశారు. ప్రభుత్వ నిధులకు తోడుగా స్థానిక దాతలు కొంతమేర ఆర్థిక వనరులు సమకూర్చటం హర్షణీయమని అన్నారు. స్థానిక అధికారుల చొరవ కూడా ప్రశంసనీయని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ వేదిక నుంచి ప్రజలకు మరిన్ని ఉత్తమ సేవలందించాలని అధికారులకు, సిబ్బందికి సూచించారు. రానున్నది ఎన్నికల కాలం కాబట్టి అందరూ అప్రమత్తంగా ఉండాలని, మంచి పనితీరు కనబరచాలని పేర్కొన్నారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి సభనుద్దేశించి మాట్లాడారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నాడు నేడు పనుల స్ఫూర్తితో జిల్లాలో ప్రభుత్వ కార్యాలయాల అభివృద్ధికి అధికారులు తీసుకున్న చర్యలు హర్షణీయమని పేర్కొన్నారు. ప్రజల సౌకర్యార్థం నియోజకవర్గం పరిధిలో పలు అభివృద్ధి పనులు చేపట్టామని గుర్తు చేశారు. జిల్లా కలెక్టర్ చొరవతో గాజువాక నియోజకవర్గం పరిధిలో ఎన్నో సంవత్సరాల కాలం నుండి పెండింగ్లో ఉన్న పలు రకాల పనులను పూర్తి చేసామని అన్నారు. కార్యక్రమం అనంతరం కార్యాలయ అభివృద్ధికి సహ కరించిన దాతలను జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే, జాయింట్ కలెక్టర్ సత్కరించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్, విశాఖ ఆర్డీవో హుస్సేన్ సాహెబ్ , భీమిలి ఆర్డిఓ భాస్కర్ రెడ్డి, స్థానిక తహశీల్దార్ రమాదేవి, కార్పొరేటర్లు వంశీ రెడ్డి మూర్తి, శ్రవణ్ షిప్పింగ్ సాంబశివరావు, స్థానిక ప్రజా ప్రతినిధులు, పలు తహశీల్దార్లు, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గ్రంధాలయంలో చదవడం మాకిష్టం

విశాలంధ్ర - అచ్యుతాపురం : స్థానిక శాఖా గ్రంధాలయంలో ఆదివారం చదవడం మాకిష్టం కార్యక్రమానికి విచ్చేసిన విద్యార్థులకు స్థానిక లైబ్రేరియన్ పురాణ కథలుపై అవగాహన కల్పించారు . ప్రతి ఆదివారం కూడా ఇలా లైబ్రరీలో చదవడం మాకిష్టం అనే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థులను తీసుకువచ్చి చదువుకుంటే విజ్ఞానాన్ని పెంపొందించుకుంటారని, కథలు, గణితములు వివిధ రకములైన పుస్తకాలు అందుబాటులో ఉంచుతామని విద్యార్థులు చేసుకోవాలన్నారు .

62వ వార్డులో బాబు ష్యూరిటీ..భవిష్యత్తు గ్యారంటీ

విశాలాంధ్ర - మల్కాపురం : పారిశ్రామిక ప్రాంతం పరిధి 62వ వార్డ్ అల్లూరి సీతారామరాజు కాలనీ తెలుగు దేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్య క్రమంలో ఆదివారం పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు పాల్గొని మాట్లాడుతూలిరానున్న తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరించారు అనంతరం బాండ్లు ఆయన చేతులు పంపిణీ చేశారు చేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షులు మజ్జి మాలి నాయుడు యూనిట్ ఇన్చార్జులు డొప్ప సన్యాసిరావు, కోరుబిల్లి రాము, అన్నెపు చంద్రశేఖర రావు, గ్రామ నాయకులు పార్టీ నాయకులు రుంజాల దిలీప్, పిలక వాసు సిపిసింగ్, పిల్లి రమణమ్మ శ్రీను సింగంపల్లి శ్రీను నాయకులు కార్యకర్తలు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో చెక్ పోస్టు ఏర్పాటు

విశాలాంధ్ర - గొలుగొండ : సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో అసాంఘిక కార్యకలాపాలను నిరోధించే దిశగా చెక్ పోస్ట్ లు ఏర్పాటుపై పోలీసు ఉన్నతాధికారులు దృష్టి సారించారు. ఈ నేపథ్యంలోనే నర్సీపట్నం ఏఎస్ఐ ఆదిరాజ్ సింగ్ కొయ్యూరు గొలుగొండ మండలాల సరిహద్దు ప్రాంతంలో చెక్పోస్టుల ఏర్పాటుకు స్థల పరిశీలన జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెక్పోస్టులు ఏర్పాటు చేసి మైదాన ప్రాంతం నుండి మన్యానికి మన్యం నుండి మైదాన ప్రాంతానికి వచ్చి పోయే వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతుందన్నారు. ఎన్నికల సమీపిస్తున్న నేపథ్యంలో ముఖ్యంగా నగదు, మద్యం అక్రమ రవాణాలను అడ్డుకట్ట వేసేందుకుచర్యలు చేపట్టామన్నారు.

ఆరోగ్య శిబిరంలో వినికిడి యంత్రాలు పంపిణీ

విశాలాంధ్ర - కే కోటపాడు : స్థానిక సంఘమిత్ర రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం గొందుపాలెంలో ఉచిత చెవి ముక్కు గొంతు వ్యాధుల వైద్య శిబిరం మరియు ఉచిత క్యాన్సర్ పరీక్షలు నిర్వహించారు. సంఘమిత్ర సొసైటీ అధ్యక్షులు కేజీహెచ్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ బండారు రామచంద్రరావు ఆధ్వర్యంలో ఒమేగా, కేజీహెచ్ వైద్యులు రోగులను పరీక్షించారు. పూర్తిగా వినికిడి లేని రోగులను గుర్తించి పదివేల రూపాయలు విలువ చేసే వినికిడి యంత్రాలను ఉచితంగా అందజేశారు. మహిళల్లో వచ్చే గర్భాశయ క్యాన్సర్లను గుర్తించే పరీక్షలు నిర్వహించారు. అనంతరం క్యాన్సర్ రోగులకు అవగాహన కలిగించారు. ఈ వైద్య శిబిరంలో వైద్య నిపుణులు డాక్టర్ సుధీర్ డాక్టర్ కావ్య డాక్టర్ శైలజ డాక్టర్ సందీప్ డాక్టర్ శ్రీకాంత్ డాక్టర్ రమణ పాల్గొన్నారు. సంఘమిత్ర సొసైటీ కార్యదర్శి బొంతు మంగపతి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సభ్యులు బండారు రమణమూర్తి, మండల మురళీకృష్ణ , బండారు గోవిందరావు, బండారు మంగపతి పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల నిరసన దీక్షను విజయవంతం చేయండి

విశాలాంధ్ర - యస్.రాయవరం : స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల నిరసన దీక్షను విజయ వంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ పంచాయ తీరాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షుడు వినోద్ రాజు పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని పెద్ద గుమ్ములూరు గ్రామంలో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ.... గాంధీజీ స్వరాజ్యం సాధన లక్ష్యంగా 73 74 రాజ్యాంగ సవరణలో స్థానిక సంస్థలకు ఇచ్చిన అధికారాలు అమలు కాకపోవడంపై నిరసన తెలియజేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు 30వ తేదీన విశాఖపట్నంలో జీవీఎంసీ ఆఫీస్ ఎదురుగా ఉన్న మహాత్మా గాంధీ విగ్రహం వద్ద స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు నిరసన తెలియజేయడం జరుగుతుందని ఈ దీక్షా కార్యక్రమానికి సర్పంచులు ఎంపీటీసీలు ఎంపీపీలు జడ్పిటిసిలు హాజరుకావాలని కోరారు.

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో వరిగడ్డి ట్రాక్టర్ తొట్టె దగ్ధం

విశాలాంధ్ర - యలమంచిలి రూరల్ : పట్టణంలో శేషుగెడ్డ శివాలయం వద్ద విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఆదివారం అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. స్థానికుల ద్వారా సమాచారం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపుచేశారు. ఈ ఘటనపై ఫైర్ సిఐ డి.రాంబాబు తెలిపిన వివరాల ఆదివారం నాడు పట్టణంలో శేషుగెడ్డ వద్ద వరిగడ్డితో వెళ్తున్న ట్రాక్టర్ తొట్టె విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వలన సుమారు రూ.2.50లక్షల రూపాయల నష్టం వాటిల్లునట్టు,రూ.3 లక్షల మేర సేవ్ చేసినట్లు ఆయన తెలిపారు.

పెద్దిపాలెంలో ఆరోగ్యశ్రీ కేంద్రంను ప్రారంభించిన అవంతి

విశాలాంధ్ర - ఆనందపురం : మండలంలో పెద్దిపాలెం గ్రామంలో ఆదివారం భీమిలి శాసనసభ్యులు అవంతి శ్రీనివాస్ ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ పేద ప్రజలకు ఆరోగ్య వంతమైన వైద్యాన్ని అందించడమే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు ద్వారా 25 లక్షలు వరకు వైద్య సేవలు అందిస్తారని పేర్కొన్నారు. అలాగే ఆరోగ్య కేంద్రానికి స్థలాన్ని ఇచ్చిన గ్రామ సర్పంచ్ బావిశెట్టి భారతమ్మను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అడపాలవరాజు, ఈ ఓఆర్డి రామారావు, మండల పార్టీ ప్రెసిడెంట్ బంక సత్యం, జడ్పిటిసి కోరాడ వెంకటరావు, ఎంపీపీ శారద ప్రియాంక, మండల పార్టీ వైస్ ఎంపీపీ పాండ్రంకి శ్రీను, సర్పంచ్ భారతమ్మ, ఎంపీటీసీ పద్మజ, ఉప్పాడ అప్పారావు భీమిలి పిహెచ్సి మెడికల్ ఆఫీసర్ కళ్యాణి, కూరాకుల మురళి ,సచివాలయ మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

గిరి విద్యార్థులకు గ్రూప్ 2 స్టడీ మెటీరియల్ పంపిణీ

విశాలాంధ్ర - అరకులోయ : గిరిజన విద్యార్థులు ఉన్నత విద్య తోపాటు ఉన్నత స్థాయిలో ఉండేందుకు వీలుగా ఈ గ్రూప్ 2 స్టడీ మెటీరియల్ ఉపయోగపడుతుంది గిరి జాగృతి అసోసియేషన్ అధ్యక్షుడు మోరి సింహాచలం అన్నారు. ఆదివారం అరకు నియోజకవర్గం మండల కేంద్రంలోని, అరకులోయ, డుంబ్రిగూడ, అనంతగిరి, పరిధిలో గల గిరిజన పేద విద్యార్థులకు గ్రూప్2 అభ్యర్థులకు గిరిజాగృతి అసోసియేషన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు ఎల్బి దయానిది చేతుల మీదుగా గిరిజాగృతి అసోసియేషన్ సభ్యులు గిరిజన పేద విద్యార్థులకు సుమారు 300 మందికి ఆదివారం ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణీ చేసారు. ఈ సందర్భంగా గిరిజాగృతి అసోసియేషన్ అధ్యక్షుడు మోరి సింహాచలం మాట్లాడుతూ గిరిజన పేద విద్యార్థులు ఉన్నత శిఖరానికి ఎదగాలని ఉచిత స్టడీ మెటీరియల్ పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని అనేక కష్ట కాలంలో గిరిజాగృతి అసోసియేషన్ పేద విద్యార్థులకు అండగా ఉంటుందని ఎటువంటి కష్టం వచ్చిన తమ దృష్టికి తేవాలని ఉచిత స్టడీ మెటీరియల్ జాగ్రత్త ఉపయోగించుకుని పేద విద్యార్థులు గ్రూప్ 2 అభ్యర్థులు తమ లక్ష్యాలను చేరుకోవాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజాగృతి అసోసియేషన్ అధ్యక్షుడు మోరి సింహాచలం, బహుజన్ టీచర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్రా విజేతలకు అభినందనలు

విశాలాంధ్ర - గోపాలపట్నం : గ్రేటర్ విశాఖ ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా విశాఖ పశ్చిమ నియోజక వర్గం గోపాలపట్నం 92 వ వార్డు వెంకటాపురం కబడ్డీ టీమ్ ఫైనల్ మ్యాచ్లో గెలిచి అగ్రస్థానంలో విన్నర్‌గా నిలిచిన విజేతలు జీవీఎంసీ కోఆప్షన్ మెంబర్ బెహరా భాస్కరరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు నిర్వహించిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో కబడ్డీ పోటీలలో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు అభినందనలు తెలిపారు. అలాగే వచ్చే ఎన్నికల్లో యువత కీలకపాత్ర పోషించి రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డిని పశ్చిమంలో ఆనంద్ కుమార్ గెలిపించుకోవాలని అన్నారు. అదేవిధంగా 92వ వార్డు ఎస్సి బిసి కాలనీలో డాక్టర్ అంబేద్కర్ యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్ సొంత నిధులతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి జీవీఎంసీ కోఆప్షన్ మెంబర్ బెహరా భాస్కరరావు 60 వేల రూపాయల నగదును అందజేశారు.

ఆయుర్వేద వైద్యుడు జమాల్ ఖాన్‌ను సన్మానించిన సంగీత దర్శకుడు ఆర్‌పి

చింతూరు - విశాలాంధ్ర : ప్రముఖ సంగీత దర్శకులు గాయకులు అయినటువంటి ఆర్పి పట్నాయక్ ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ ను హైదరాబాద్‌లో తమ నివాసానికి ఆహ్వానించి సన్మానించి ఆతిథ్యం ఇచ్చినారు. ఆర్పి పట్నాయక్ కుటుంబ సభ్యులు తో కలిసి జమాల్ ఖాన్ కొన్ని గంటల పాటు గడిపారు. ఆయుర్వేదంలో తాను చేస్తున్న సేవలకు గాను ప్రజలు నేడు సమాజంలో మంచి గౌరవ మర్యాదలు ఇస్తున్నారని, డబ్బుతో కొనలేనిది మంచి మనసుతో పొందవచ్చని ప్రేమాభిమానాలు ప్రజల్లో నుండి వస్తాయని తాము చేస్తున్న మంచి పనులను ప్రతి ఒక్కరు గుర్తిస్తారని సంభాషించారు. మంచి సంగీతంతో కూడా కొన్ని రకాల మానసిక రుగ్మతలను రూపుమాపే శక్తి సంగీతానికి ఉందని మనసులను కదిలించే మహత్తర మైన సంజీవని పాటల్లో దాగి ఉందని చైతన్యాన్ని ఉత్సాహాన్ని పోరాటాన్ని కలబోసి పాడిన పాటలు నేడు ఎంతోమంది మనసులను కదిలించేలా ఉన్నాయని కేవలం మందులతోనే కాకుండా మానసిక చికిత్స కూడా మనుషుల రుగ్మతలను తగ్గించేలా ఉంటాయన్నారు. ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ ఆహ్వానించిన మరుక్షణమే తమ నివాసానికి వచ్చినందుకు ఆతిథ్యం స్వీకరించినందుకుగాను ఆర్పి పట్నాయక్ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

రాష్ట్ర ప్రజలు జగన్‌ను నమ్మే పరిస్థితి లేదు : వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో జనసేన - టీడీపీ కూటమి ప్రభుత్వమే ఏర్పాటు అవుతుందని జనసేన విశాఖ నగర అధ్యక్షు లు వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఆదివారం శివాజీపాలెంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడు తూ భీమిలిలో పెట్టిన సభ జగన్ ప్రభుత్వం పెట్టిందా ? వైసీపీ పార్టీ పెట్టుకుందా అర్థం కావడం లేదని అన్నారు. ఎన్నికల శంఖం అని చెప్పి భీమిలి అభ్యర్థి పేరును సభలో ప్రకటించకపోవడం బట్టి ఆ పార్టీ పరిస్థితి అర్థం అవుతుంద న్నారు. పాదయాత్రలో చెప్పిన విషయాలే జగన్ మరలా మరలా చెప్పారని అన్నారు. 175 సీట్లకు జగన్ ను చూసే ఓట్లు వేస్తే అభ్యర్థులని మార్చాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. జగన్ పెట్టిన 56 కార్పొరేష న్లకి ఒక్క రూపాయి నిధులు ఇచ్చారా అన్నారు. ఇసుక మేటలు, లేట్ రైట్ లు, గనులు జగన్ అమ్ముకుంటున్నారని, స్వంత చెల్లికి న్యాయం చేయలేని జగన్ ఎవరికి న్యాయం చేస్తారని రాష్ట్ర ప్రజలు జగన్ నమ్మే పరిస్థితిలో లేరని చెప్పారు. భీమిలి సభలో నాయకులకే అపాయింట్మెంట్ ఇవ్వని జగన్ కార్యకర్తలతో నేరుగా మాట్లాడే పరిస్థితి ఉందా అన్నారు. విశాఖ తూర్పులో ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ ఓటమి ఖాయమని చెప్పారు. విశాఖ నగరాన్ని విధ్వంసం చేసి, విలువైన ఆస్తులను తన అంచర్లకి కట్టబెట్టారని ఆరోపించారు. విలువైన పర్యాటక ప్రాజెక్టులను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టడాన్ని వంశీకృష్ణ వ్యతిరేకించారు. సమావేశంలో కార్పొరేట్ మూర్తి యాదవ్, శివ పసాద్ రెడ్డి, లక్ష్మీ పాల్గొన్నారు.

టిడిపి జనసేన అభ్యర్థి ఎవరైనా గెలుపే లక్ష్యం

జనసేన జిల్లా అధ్యక్షుడు పంచకర్ల రమేష్ బాబు

విశాలాంధ్ర - పెందుర్తి : వచ్చే ఎన్నికల్లో పెందుర్తి నియోజకవర్గం నుండి టిడిపి జనసేన ఏ పార్టీ అభ్యర్థి అయినా గెలుపే తన లక్ష్యమని, అలాగే పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు అదే లక్ష్యంతో పనిచేయాలని జనసేన రూరల్ జిల్లా అధ్యక్షుడు పంచకర్ల రమేష్ బాబు పిలుపునిచ్చారు. టిడిపి జనసేన పొత్తుపై ప్రజలకు అవగాహన కల్పించడం వైసిపి అరాచకాలను వెల్లడించడమే లక్ష్యంగా ఆ పార్టీ నాయకులు గల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మండలంలోని గవర జగ్గయ్యపాలెం నరవ చింతగట్ల ఇప్పిలివానిపాలెం గ్రామాలలో జన సైనికులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రమేష్ బాబు స్వయంగా బైక్ నడిపి శ్రేణులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ వైసిపి పాలనలో ఉత్తరాంధ్రకు అన్ని విధాల అన్యాయం జరిగిందని ఆవేదన వినిపించారు. యువతకు ఉద్యోగాలు రాలేదని పోలవరం ప్రాజెక్టు పూర్తి కాలేదని ప్రత్యేక హెూదా మరిచిపోయారని రైల్వే జోన్ ఉసెత్తలేదని స్టీల్ ప్లాంట్ అమ్మకం పైనా స్పందించలేదని, సృజల స్రవంతిని నీరు గార్చారని ఆరోపించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని అదోగతి పాలు చేశారని విమర్శించారు. రాష్ట్ర భవిష్యత్తును కాపాడటం కోసం చంద్రబాబు, పవన్ కళ్యాణ్ పొత్తు నిర్ణయం తీసుకున్నారని వారి నిర్ణయాలను అందరూ గౌరవించాలని సూచించారు. స్థానిక వైసిపి నాయకులు అడ్డగోలుగా దోచుకుంటున్న ప్రభుత్వ సంపదను టిడిపి జనసేన ప్రభుత్వం అధికారంలోకి రాగానే మెడలు వంచి వసూలు చేస్తామని హెచ్చరించారు. సభకు అధ్యక్షత వహించిన గల్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ వైసిపి నాయకులను తరిమికొట్టాలని జనసేన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుండి పలువురు యువకులు జనసేన తీర్థం పుచ్చుకున్నారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన పంచకర్ల రమేష్ బాబు పార్టీ శ్రేణులను సొంత బిడ్డల్లాగా చూసుకుంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన 88 వ వార్డు అధ్యక్షుడు ఒబ్బిన జనార్ధన్ శ్రీకాంత్ ఇందల రమణ, అయిత సింహాచలం, టిడిపి నాయకులు చిన్నారావు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

విశ్లేశణాత్మక నైపుణ్యాలతో విజయం సాధించవచ్చు

విశాలాంధ్ర బ్యూరో- అనకాపల్లి : నిర్ణయాత్మకంగా విశ్లేషణాత్మక నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడం ద్వారా పోటీ పరీక్షల్లో విజయం సాధించవచ్చని కంప్ట్రోలర్ ఆడిటర్ జనరల్ (కాగ్) ఆఫ్ ఇండియా సీనియర్ ఆడిటర్ కె.ఎస్.రాజు పేర్కొన్నారు. శ్రీ గౌరీ గ్రంథాలయంలో శ్రీధర్ సీసీఇ (విశాఖ పట్నం) ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన 'రైల్వే ఉద్యోగాలు' అవగాహన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. పోటీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు సమయ నిర్వహణ, ఏకాగ్రత శక్తిని మెరుగుపరుచుకోవాలని విజ్ఞప్తి చేశారు. రైల్వే పరీక్షల కోసం ప్రిపరేషన్ స్ట్రాటజీ, పరీక్షా సరళి, ప్రాథమిక, సొల్యూషన్ పుస్తకాల ప్రాధాన్యతలను రాజు వివరించారు. శ్రీధర్ సీసీఇ పాకల్టీ కె.సూర్య మాట్లాడుతూ. భవిష్యత్‌లో శ్రీగౌరీ గ్రంథాలయంలో స్టాఫ్ సెలక్షన్ కమిషన్, రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు, బ్యాంకు ప్రొబేషనరీ ఆఫీసర్ మొదలగు పోటీ పరీక్షలకు ఉచిత అవగాహన సదస్సులు, ఆన్‌లైన్ ద్వారా ఉచిత శిక్షణా తరగతులు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో శ్రీ గౌరీ గ్రంథాలయ కార్యదర్శి కాంద్రేగుల వెంకటరమణ, సభ్యులు బొడ్డేడ జగ్గఅప్పారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్ఆర్‌బీ నిర్వహించు అసిస్టెంట్ లోకొ పైలట్ పోస్టుల పరీక్షలకు నిర్వహించిన మాక్ టెస్ట్‌కు దేవరాపల్లి, అనకాపల్లి, చోడవరం, కశింకోట, మాడుగుల, పాయకరావుపేట, సబ్బవరం, అచ్యుతాపురం, బుచ్చయ్యపేట, యలమంచిలి మొదలగు మండలాల నుంచి ఎంపిక చేసిన విద్యార్థులు హాజరయ్యారు.

బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొనాలి

విశాలాంధ్ర - యలమంచిలి రూరల్ : ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి ఆధ్వర్యంలో యలమంచిలి, ఎస్.రాయవరం మండలాల్లో 2024-25 ఆర్థిక సంవత్సరానికి విద్యుత్ పంపిణి సంస్థలు ప్రతి పాదించిన వార్షిక ఆదాయ అవసరాలు, రిటైల్ ధరలపై, ఐదవ నియంత్రణ కాలం మొత్తానికి 2024-25 నుండి 2028-29 వరకు పంపిణి, సరఫరా, ఎస్-ఎలిసి వ్యాపారానికి గాను సమగ్ర ఆదాయ అవసరాలు, వీలింగ్ ధరలపై ఈ నెల 29 నుండి ఫిబ్రవరి 1వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు ఏపిఈపిడిసిఎల్ అనకాపల్లి డివిజన్ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ కె.రాజశేఖర్ ఆదివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు, విద్యుత్ వినియో గదారులు ఎవరైనా సరే తమ అభిప్రాయాలను తమ దగ్గరలో ఉన్న ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆఫీస్‌లో కానీ, అనకాపల్లి జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఆఫీస్లోగానీ నిర్వహించే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎ.పి.ఇ.ఆర్.సి వారికీ తెలపవచ్చన్నారు. టారిఫ్ ప్రతిపాదనలు వెబ్ సైట్లో డౌన్లోడ్ చేసుకొనవచ్చని తెలిపారు. అనకాపల్లి జిల్లా డివిజన్ ప్రజలు అందరూ బహిరంగ ప్రజాబిప్రాయ సేకరణలో పాల్గొని తమ అబిప్రాయాలను స్వేచ్ఛగా తెలిపే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

విశాలాంధ్ర - కొమ్మది : సోమవారం ఉదయం 09:00 నుండి మధ్యాహ్నం 03:00 గంటల వరకు మారికవలస సబ్ స్టేషన్ నందు గల 11 కేవి ఇండస్ట్రియల్ ఫీడర్ పై మరమ్మత్తుల నిమిత్తం మారికవలస జం, మారికవలస గ్రామం, బిస్లరీ వాటర్ కంపెనీ, బోరవానిపాలెం, మారికవల్స జేఎన్‌యుఆర్ఎం కాలనీ, డంపింగ్ యార్డ్, బోరవానిపాలెం డ్రైవర్స్ కాలనీ, జేకే లేఅవుట్, టొయోటా షోరూమ్, కొత్త పరదేశిపాలెం, పాత పరదేశిపాలెం, క్రింది ప్రాంతాలకు విద్యుత్ నిలుపుదల చేయబడునని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ.పోలాకి శ్రీనివాసరావు తెలిపారు.

తెదేపా విజయానికి అందరం కలిసికట్టుగా పని చేద్దాం

విశాలాంధ్ర - అనంతగిరి : రాష్ట్రంలో రాబోవు సార్వత్రిక ఎన్నికలకు తిరిగి తెలుగుదేశం పార్టీ కార్య కర్తల అందరూ కలిసి కట్టుగా పనిచేసే విజయం పొందుదామని తెలుగుదేశం కార్యకర్తలు ఏకగ్రీవ అంగీకారానికి వచ్చారు ఆదివారం నాడు కాశీపట్నం పంచాయతీ కేంద్రంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు సమావేశం నిర్వహించుకున్నారు ఈ సమావేశానికి ప్రస్తుత మాజీ సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొని తమ తమ అభిప్రాయాలు తోటి వారితో పాలుపంచుకున్నారు అయితే ఇటీవల అరకులోయ అసెంబ్లీ నియోజకవర్గానికి శ్రీవేరి దోన్నుదొరను నియోజకవర్గ ఇన్చార్జిగా నియమించడం కొందరు వ్యతిరేక శక్తులు దాన్ని తీర్ణించుకోలేక అనేక విధాలుగా తెలుగుదేశం పార్టీని ఓడించాలని ప్రయత్నం చేస్తున్నారు ఈ ఉచ్చులో పడి కొందరు అనవసరపు ప్రకటనలు ఇచ్చి పార్టీ ప్రతిష్టకు మచ్చ తెచ్చే విధంగా ప్రయత్నిస్తారని దీనివల్ల రాబోవు సార్వత్రిక ఎన్నికలకు తీవ్ర ప్రభావం చూపుతుందని కొందరు అభిప్రాయపడ్డారు అలాగే పార్టీ అధిష్టానం ఎవరికైతే బీఫార్మచ్చి పోటీలో నిలుపుతారో వారికే మనము అందరం మద్దతు పలికి గెలిపిద్దామని వారందరూ ఏకగ్రీవంగా తీర్మానించుకున్నారు అనేక సర్వేలు చేసి అనంతరం అధిష్టానం పార్టీ టికెట్ కేటాయిస్తుందని దానికి అందరూ కట్టుబడి ఉండాలని వ్యతిరేకంగా మాట్లాడితే పార్టీకి తీవ్ర నష్టం ఏర్పడుతుందని మరికొందరు అభిప్రాయం వెల్లబుచ్చారు గతంలో శ్రావన్, దోన్నుదొర 5 సంవత్సరాలు పార్టీ ఎదుగుదలకు ఎంతో కృషి చేశారని అందువల్ల ఎవరికి టికెట్ వచ్చిన కలిసి పనిచేసే గెలిపిద్దామని అభిప్రాయం తెలిపారు ఇప్పటికైనా గ్రూప్ రాజకీయాలు మానేసి పార్టీలో పదవులు అనుభవిస్తూ పార్టీ తీర్మానానికి కట్టుబడి ఉండాలని అందువల్ల ప్రతి ఒక్కరు పార్టీ నిర్ణయానికి కట్టుబడాలి అన్నారు ముఖ్యంగా పార్టీలో పదవులు అనుభవిస్తున్న వారు ఈ విధమైన గ్రూపు రాజకీయాలు చేయడం తగదని ఈ విషయం అధిష్టానం దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయం చేసుకున్నారు ఇప్పటివరకు ప్రతిపక్షంలో ఉన్న తెలుగుదేశం రాబోవు రోజుల్లో అధికార పక్షం వైపు నడిపించాలని ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తీర్మానించారు ఏ ఒక్కరు అధిష్టాన నిర్ణయానికి వ్యతిరేకంగా ప్రవర్తించవద్దని లేకపోతే అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లి పార్టీ అనుకూలంగా చేయాలని ప్రతి ఒక్కరూ అభిప్రాయం తెలిపారు.

వైకాపాకు నాడు బీటలు... నేడు పగుళ్లు : గిడ్డి ఈశ్వరి

విశాలాంధ్ర - చింతపల్లి : నాడు స్థానిక ఉప పోరులో మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీ లో వార్డు సభ్యుల ఎన్నికలలో వైకాపా కోటకు బీటలు వారిన విషయం మరువక ముందే ఆ కోటకు నేడు పగుళ్ల ఏర్పడ్డాయి. తెదేపా గ్రామ కమిటీ అధ్యక్షుడు రీమల ఆనందరావు నేతృత్వంలో ఎస్సీ కాలనీ వాసి చిందాడ అప్పారావు (చిన్న) ఆధ్వర్యంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు కిలో పూర్ణచంద్రరావు అధ్యక్షతన నిర్వహించిన భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తెదేపా పాడేరు నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ శాసన సభ్యురాలు గిడ్డి ఈశ్వరి ముఖ్య అతిథిగా విచ్చేశారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశాన్ని ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ ఒక్క ఛాన్స్ అంటూ ప్రజలను మభ్యపెట్టిన జగన్ రెడ్డి మాయ మాటలు నమ్మి వైసీపీకి ఓటు వేసి ప్రజలు మోసపోయారన్నారు, జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక గిరిజనులను, దళితులను, బీసీలు, బలహీనవర్గాల అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని, గిరిజన గ్రామాల అభివృద్ధి గాలికి వదిలేసారన్నారు, అంబేద్కర్ కాలనీలో నాడు టిడిపి ప్రభుత్వ హయాంలో నిర్మించిన సిసి రోడ్లు, రక్షిత మంచినీటి పథకాలు తప్ప వైసిపి ఐదేళ్ల పాలనలో ఒక్క అభివృద్ధి పనైనా చేశారా అని ప్రశ్నించారు, ఎన్నడైనా వైసీపీ నాయకులు అంబేద్కర్ కాలనీకి వచ్చి కాలనీ పరిస్థితిని, ప్రజల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారా? అన్నారు. జగన్ రెడ్డి అధికారంలోకి వస్తే 45 ఏళ్లకే గిరిజనులకు పెన్షన్ ఇస్తానని చెప్పి మాట మార్చేశారన్నారు, బెస్ట్ అవైలబుల్ పాఠశాలలతో పాటు టీడీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 15 రకాల పథకాలను రద్దు చేసిన ఘనత జగన్ రెడ్డి దే అన్నారు, గిరిజన గ్రామాలకు రహదారులు, రక్షిత మంచినీటి పథకాలు అందుబాటులో లేక ఆదివాసీలు అవస్థలు పడుతున్నారన్నారు, ఈ సమస్యలన్నీ వైసీపీ నాయకులకు కనిపించవా, వినిపించవా అన్నారు, చింతపల్లి వచ్చిన జగన్ రెడ్డి ఆదివాసి సమస్యలపై ఒక మాటైనా మాట్లాడాడా అని ప్రశ్నించారు, జీవో నెంబర్ 3, బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చడం, ఎర్రవరం హైడ్రోపోవర్ ప్రాజెక్టు గురించి కనీసం నోరు విప్పలేదన్నారు, తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ ప్రాజెక్టులన్ని రద్దు చేస్తారని అరకు సభలో మన నాయకుడు చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన వెంటనే గిరిజనులకు నష్టం కలిగించే జీవోలన్నీ రద్దు చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం పరిశీలకుడు రాజమండ్రి నారాయణ రావు, అరకు పార్లమెంట్ కార్యదర్శి చల్లంగి జ్ఞానేశ్వరి, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లంగి లక్ష్మణరావు, మండల అధ్యక్షుడు కిలో పూర్ణ చంద్రరావు, ఉపాధ్యక్షుడు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి శెట్టి నాగేశ్వర రావు, సీనియర్ నాయకుడు బేతాళుడు, అధిక సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అంబేద్కర్ కాలనీలో 70 కుటుంబాలు తెదేపాలో చేరిక

విశాలాంధ్ర - చింతపల్లి : మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీలో స్థానిక సంస్థల వార్డు సభ్యుని ఎన్నికలలో వైకాపాకు బీటలు వారిన విషయం మరువక ముందే ఆ కాలనీలోని సుమారు 70 కుటుంబాలకు చెందిన వారు తెదేపా పాడేరు నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ శాసనసభ్యురాలు గిడ్డి ఈశ్వరి ఆధ్వర్యంలో తెదేపా తీర్థం పుచ్చుకున్నారు. తెదేపా గ్రామ కమిటీ అధ్యక్షుడు రీమల ఆనందరావు కుమార్తె ఝాన్సీ రాణి ఇక్కడ జరిగిన వార్డు సభ్యుల ఉప ఎన్నికల్లో తెదేపా అభ్యర్థిగా విజయ దుందుభి మ్రోగించిన విషయం తెలిసిందే. దీంతో నాటినుండి అంబేద్కర్ యూత్ తెలుగుదేశం వైపు ఆకర్షితులయ్యారు. ఈ క్రమంలో అంబేద్కర్ యూత్ సభ్యులు, కాలనీకి చెందిన సుమారు 70 కుటుంబాలతో తెలుగుదేశం పార్టీలో చేరేందుకు సుముఖత వ్యక్తం చేయడంతో ఆ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు చిందాడ అప్పారావు (చిన్న) నేతృత్వంలో ఏర్పాటు చేసిన సమావేశానికి తెదేపా పాడేరు నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ శాసన సభ్యురాలు గిడ్డి ఈశ్వరి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ కాలనీకి చెందిన 70 కుటుంబాల వారు ఆమె సమక్షంలో తెదేపా తీర్థం పుచ్చుకున్నారు. వారందరికీ పార్టీ కండువాలు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి పరిపాలనను చూసి అదే రీతిగా ఆయన కుమారుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలిస్తాడన్న నమ్మకంతో అధికారం కట్టబెట్టిన రాష్ట్ర ప్రజలకు నవరత్నాల పేరుతో నయవంచన చేసిన ప్రభుత్వం, సంక్షేమం ముసుగులో అభివృద్ధిని విస్మరించిన ప్రభుత్వం వైకాపా అన్నారు. వైకాపా విజయానికి అహర్నిశలు శ్రమించిన ప్రజలను విస్మరించిన ఈ ప్రభుత్వానికి రాబోవు సార్వత్రిక ఎన్నికలలో ప్రజలే తగిన గుణపాఠం చెప్పనున్నారన్నారు. నమ్ముకున్న ప్రభుత్వం న్యాయం చేస్తుందని నాలుగున్నర ఏళ్ల పాటు ఎదురు చూసిన కాలనీవాసులకు నిరాశే మిగిలింది. దీంతో గడచిన కొన్ని నెలలుగా కాలనీవాసులు, అంబేద్కర్ యూత్ సభ్యులు తెదేపాలో చేరాలని నిర్ణయించుకోవడంతో ఆ కాలనీకి చెందిన చిందాడ అప్పారావు ఆధ్వర్యంలో సుమారు 70 కుటుంబాలకు చెందిన వారు తెదేపా పాడేరు నియోజకవర్గం ఇంచార్జ్ గిడ్డి ఈశ్వరి సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా గిడ్డి ఈశ్వరి వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో తెదేపా పాడేరు నియోజకవర్గ పరిశీలకుడు రాజమండ్రి నారాయణ, అల్లూరి జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి చల్లంగి లక్ష్మణ రావు, అరకు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి చల్లంగి జ్ఞానేశ్వరి, సీనియర్ నాయకుడు పెదిరెడ్ల బేతాళుడు, అరకు పార్లమెంట్ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు లక్కోజు నాగభూషణం, మండల అధ్యక్ష, ఉపాధ్యక్షులు కిలో పూర్ణచంద్రరావు, ఆంద్రాబు లక్ష్మణ్, గోసరెడ్డి సోమేశ్వర రావు, దేపూరి కృష్ణవేణి, సేవ ఈశ్వరమ్మ, పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో అంబేద్కర్ కాలనీవాసులు పాల్గొన్నారు.

షరుతలకు కొంత మంది గుత్తేదారులు పంగనామాలు

విశాలాంధ్ర - సింహాచలం : ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీవరాహ లక్ష్మీనృసింహ స్వామివారి భక్తులు దర్శనం కు భక్తీతో ఎక్కడెక్కిడి నుంచో వచ్చిన భక్తులను తీవ్ర అసహనానికి గురి అవుతున్నారు. తలనీలాలు సమర్పించే దగ్గర కూడా నిర్ణయించిన ధరల కంటే అదనంగా వసూలు చేస్తున్నట్లు భక్తులు తెలిపారు. అంతే కాదు ఆలయానికి వచ్చిన భక్తులు కాలకృత్యాలు తీర్చు కోవాలంటే మరుగుదొడ్లు, మూత్రశాలలు లేక ఇబ్బందులు పడుతుంటే ...దేవాదాయ శాఖ పరిధిలో ఉన్న స్థలంలోనే ప్రైవేటు వ్యక్తులు మరుగుదొడ్లు మూత్రశాలలు ఏర్పాటు చేసి భక్తుల దగ్గర పది రూపాయల చొప్పున తాత్కాలిక బోర్డులు ఏర్పాటు చేసి మరీ ముక్కు పిండి డబ్బులు వసూలు చేస్తున్నారు. ప్రతి భక్తుడు ఇలాగే ఇబ్బందులు ఎదుర్కొంటు న్నామని భక్తులు చెబుతున్నారు. భక్తుల సెంటిమెంట్ని ఆసరాగా చేసుకొని ఇష్టానుసారంగా భక్తులను దోచు కుంటున్నారు. వేలంపాట సమయంలో దేవస్థానం నిర్దేశించిన ధరలను అమలులో ఇక్కడ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహ రిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. ఇందుకు ఉదహరణ బహిరంగ వేలం షరుతలకు కొంతమంది గుత్తేదారులు పంగనామాలు పెడుతున్నారని భక్తుల వాదన. దేవస్థానం వారు నిర్ణయించిన కొబ్బరికాయ సైజు 10,12 ఒక్కొకొబ్బరికాయ (కానీ ఆ సైజు కొబ్బరికాయలు అమ్మటం లేదు) పూజాసామగ్రితో కలిపి ధర రూ.30/-లు నిర్ణయిస్తే గుత్తేదారు కాయ ఒక్కింటికి రూ.40/-లు నుండి రూ.50/-లు అధికధరకు, లాకర్ వద్ద బ్యాగ్ ఒక్కొంటికి రూ.10/-లు ఉంటే ఒక్కొబ్యాగ్ కు రూ.20/- నుండి రూ.30/-, కౌంటర్ జోడు భద్రాలవద్ద, గాలిగోపురం వద్ద సెల్ ఫోన్ భద్రపరచుటకు ఫోన్ ఒక్కింటికి రూ.5/-లు ఉంటే సందెట్లో సడేమియా లా ఒక్కోదానికి రూ.10/-లు వసూలు చేస్తూ భక్తుల నెత్తిన శఠగోపురం పెడుతున్నారు. ఇటీవల ఓ సూపరిండెంట్ గాలిగోపురం వద్ద సెల్ ఫోన్ కౌంటర్ వద్ద సెల్ ఫోన్ భద్రపరచుటకు ఎంత అని అడిగారు రూ.10/-లు అని కౌంటర్ లో ఉన్న వ్యక్తి సదరు అధికారికి సమాధానం ఇచ్చారు. వెంటనే అధికారి కొండక్రింద కార్యాలయానికి గుత్తేదారుని రమ్మని ఆదేశించారు. నిన్న(ఆదివారం) గుత్తే దారునికి నోటీస్ ఇవ్వటం జరిగిందని సమాచారం. అదేవిధంగా ఇందుకు సాక్ష్యం కొండపైన ఉన్న వి.ఆర్. ఓ కౌంటర్లో ఉన్న ఫిర్యాదుల పుస్తకమే. ఇక దేవస్థానం సత్రం గదులను అద్దెకు తీసుకునే భక్తులు గదులు నిర్వహణ సరిగా లేకపోవడంతో ఇబ్బంది పడుతున్నారు. రెండు, మూడ్రోజుల వరకు దుప్పట్లు మార్చకపోవడం, స్నానపుగదులు, మరుగుదొడ్లను సరిగా పరిశుభ్ర చేయడం లేదనే ఫిర్యాదులు అందుతున్నా పట్టించుకునే నాధుడే కరువాయే.

జగన్ రెడ్డికి కౌంట్ డౌన్ స్టార్ట్ : బుద్ధ నాగజగదీష్

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : జగన్ రెడ్డికి కౌంట్ డౌన్ మొదలైందని ఇక మిగిలింది 74 రోజులు మాత్రమేనని వైయస్సార్ సిపి దురాగతాలకు ప్రజాకోర్టులో శిక్ష పడే సమయం ఆసన్నమైందని ఎన్నికలకు తాము సిద్ధంగా ఉన్నామని జగన్ రెడ్డి వైఎస్ఆర్సిపి నేతలు చెబుతుంటే మరోవైపు ప్రజల కూడా వారిని ఓడించేందుకు సిద్ధంగా ఉన్నారని అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ శాసన మండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు వైసీపీ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. జగన్ రెడ్డి అహంకారానికి వైసీపీ అరాచక పాలనకు స్వస్తి పలికేందుకు రైతులు, యువత, ప్రభుత్వ ఉద్యోగులు అంతా సిద్ధమయ్యారని వీరికి తోడు చెల్లమ్మ షర్మిల కూడా అంతహ పుర రహస్యాలను బయటపేడుతుందని ఇక జగన్ రెడ్డికి పోయేకాలం దగ్గర అయిందని జగదీష్ అన్నారు. ఎన్నికల తర్వాత వైయస్సార్సీపి జెండా కనుమరుగు అవుతుందని ఆంధ్రప్రదేశ్ ను పూర్తిగా నాశనం చేసిన పార్టీ వైకాపా, ఇలాంటి పార్టీ ప్రజలకు అవసరం లేదని ఒక యుద్ధం మొదలైందని అందుకు టిడిపి సిద్ధమైందని ఈ కురుక్షేత్ర ధర్మ యుద్ధంలో టిడిపి జనసేన గెలుస్తాయని, గత ఐదు ఏళ్లలో జగన్ రెడ్డి కనీసం ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి చేయలేదని, చేసిన శంకుస్థాపనకు రెండు మూడు శంకుస్థాపనలు చేసుకుంటూ పోతున్నాడని నాగ జగదీష్ ఎద్దేవా చేశారు. తెలుగుదేశం అధికారంలో ఉంటే సాగునీటి ప్రాజెక్టులన్ని పూర్తి అయ్యేవని కొత్త పన్నులు వేసి ధరలు పెంచి ప్రజల రక్తాన్ని జలగల పీడిస్తున్నాడని ఈ సైకో జగన్ రెడ్డి టిడిపి హయాంలో లేని అప్పులు, కష్టాలు ఇప్పుడు ఎందుకు వచ్చాయో ప్రజలు ఆలోచించాలని జగదీష్ హితవు పలికారు. రాష్ట్రంలో వైయస్సార్సీపి బాధితులే టిడిపికి స్టార్ క్యాంపియనర్లు, నష్టపోయిన రైతులు, ఉద్యోగాలు రాని యువత, మహిళలు టిడిపి స్టార్ క్యాంపినర్లే. ఒకప్పుడు 200 ఉన్న విద్యుత్తు బిల్లులు ఇప్పుడు ఐదు రెట్లు పెరిగి వెయ్యికి చేరాయని, మద్యం నిత్యవసర వస్తువుల ధరలు, ఆర్టీసీ బస్సులు చార్జీలను పెంచితూ ప్రజలను దోచుకుంటుంది జగన్ రెడ్డి అని టిడిపి హయాంలో అందరికీ ఉచితంగా దొరికే ఇసుక ఇప్పుడు సామాన్యులకు అందనంత ధరకు చేరిపోయిందని వై కాపా అసమర్ధత అంహకార పాలన వల్ల రాష్ట్రం ఎంతో నష్టపోయిందని 20 ఏళ్ళ వెనక పోయిందని నాగ జగదీష్ అన్నారు. రాష్ట్రంలో మద్యాన్ని నిషేధిస్తామని హామీ ఇచ్చిన జగన్ రెడ్డి 25 ఏళ్ల పాటు మద్యంపై వచ్చిన ఆదాయాన్ని తాకట్టు పెట్టి 36 వేల కోట్లు అప్పు తీసుకున్న ఘనత ఈ జగన్ రెడ్డికే దక్కుతుందని జగదీష్ అన్నారు. జగన్ రెడ్డి సీట్లు అభ్యర్థులకు సీట్లు ప్రకటిస్తుంటే అభ్యర్థులు మాత్రం వైసీపీని వదిలిపోతున్నారని, ఇప్పటికీ ఆరుగురు ఎమ్మెల్యేలు, నలుగురు ఎంపీలు, వైసీపీని వదిలిపెట్టి వెళ్లారని రానున్న ఎన్నికల్లో ఈ వైకాపా ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో కలిపి వేయాలని నాగ జగదీష్ ప్రజలకు పిలుపు ఇచ్చారు. ఈ సమావేశంలో పట్టణ ప్రధాన కార్యదర్శి కొట్ని రామకృష్ణ , జిల్లా కార్యదర్శి మల్ల గణేష్ పాల్గొన్నారు.

హైడ్రో పవర్ ప్రాజెక్ట్ పనులు తక్షణమే నిలిపివేయాలి : సీపీఎం

విశాలాంధ్ర - దేవరాపల్లి : దేవరాపల్లి, మండలం చింతలపూడి పంచాయతీ బలిపురం సమీపం నుండి వీలుపర్తి పంచాయతీ మారిక కొండ వరకు అధాని కంపిని తల పెట్టిన హైడ్రో పవర్ ప్లాంట్ నిర్మాణం పనులను.చేపొట్టడం పై గిరిజనులు ఆగ్రహం వ్యక్తం చేసారు.ఆదివారం హైడ్రో పవర్ ప్రాజెక్టు పనులు చేపట్టడానికి కాంట్రాక్టర్లు ప్రయత్నం చేయగా సిపిఎం ఆధ్వర్యంలో గిరిజనులు అడ్డు కొని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నెల రోజులు క్రితమే పనులు చేపట్ట వద్దని తెలియ జేసినప్పటికి మరల యధావిధిగా పనులు ఎలాచేస్తూన్నారని ప్రశ్నించారు.యంత్రాలును వెనుకకు పంపించి మరలా ఈప్రాంతం లోని ఎటువంటి పనులు చేపొట్టిన తీవ్ర పరినామాలు ఎదుర్కోవలసి వస్తుందని హెచ్చరించారు.వీరికి మద్దతుగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి వెంకన్న మండల కార్యదర్శి బిటి దోర పాల్గోని మాట్లాడారు,హైడ్రో పవర్ ప్లాంట్ పనులు కోసం అధాని కంపినికి చెందిన కొంత మంది,యంత్రాలు ద్వారా స్వాయల్ పరిక్షలు చేస్తున్నారని స్థానికంగా ఎవరికీ తెలియకుండా పనులు ఎలా చేస్తారని ప్రశ్ననించారు.గతంలోనే పనులు చేయ వద్దని తెలిపినప్పటికీ గోప్యంగా పనులు చేయడంపై వారు మండీ పడ్డారు,గతంలో రైవాడ ప్రాజెక్టుపై హైడ్రో పవర్ ప్లాంట్ చేపాడుతున్నట్లు దీనికి కేబ్ నేట్ ఆమోదం పొందినట్లు వచ్చిన వార్తలు ఇప్పుడు నిజమయ్యాని దుయ్య బట్టారు.చింతలపూడి పంచాయతీలో బలిపురం సమీపం నుండి మారిక కోండకు హైడ్రో పవర్ ప్లాంట్ నిర్మాణం కోసం పనులు ప్రారంబించారని ఇది పూర్తి అయితే అటు చింతలపూడి పంచాయతీలోని 9 గ్రామాలు,తామారబ్బ పంచాయతీ లో 7 గ్రామాలు. రైవాడ ఆయకట్టు రైతులకు సుమారుగా 20 వేలు ఎకారాలకు సాగు నీరు. లక్షలాది మందికి త్రాగు నీటికి.తీవ్రమైన ప్రమాదం ఏర్పడుతుందని తెలిపారు వెంటనే ప్రాజెక్టు పనులు నిలుపుదలకు స్థానిక. ఉపముఖ్యమంత్రి జోక్యం చేసుకొని నిలిపివేయాలని కోరారు.

29న మల్లుదొర విగ్రహావిష్కరణకు తరలిరండి!

విశాలాంధ్ర - రాజవొమ్మంగి : గిరిజన యోధుడు, స్వాతంత్ర్య సమరయోధుడు గాం మల్లుదొర జన్మించి, తుది శ్వాస విడిచిన కొయ్యూరు మండలంలోని కాకరపాడు సెంటర్లో రాష్ట్ర అల్లూరి సీతారామరాజు యువజన సంఘం ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు జిల్లాలో తొలిసారిగా ఆయన నిలువెత్తు విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఈ నెల 29వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు జరిగే ఆవిష్కరణకు అందరూ తరలి రావాలని జాతీయ అల్లూరి సీతారామరాజు యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పడాల వీరభద్రరావు పిలుపునిచ్చారు. ఆదివారం కాకరపాడు వెళుతూ రాజవొమ్మంగిలో పాత్రికేయులతో మాట్లాడుతూ మల్లుదొర అల్లూరికి ప్రధాన అనుచరుడుగా అల్లూరి పితూరీలో కీలక పాత్ర పోషించి 17 సెప్టెంబర్ 1923న పట్టుబడగా వాల్తేరు ఏజెన్సీ న్యాయస్థానం మరణశిక్ష విధించిందని, దానిపై అప్పీలుకు వెళ్ళగా జీవిత ఖైదుగా మార్చి అండమాన్ సెల్యూలర్ జైల్లో బంధించడం జరిగిందని, స్వాతంత్ర్యం అనంతరం 1952లో తొలిసారి జరిగిన భారత దేశ సార్వత్రిక ఎన్నికల్లో విశాఖపట్నం రిజర్వుడు స్థానం నుండి పార్లమెంటు సభ్యుడిగా ఎన్నికయ్యాడని, పార్లమెంటులో ఆయన ప్రసంగానికి ఆనాటి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ సభలో నిలబడి చప్పట్లు కొట్టి అభినందించడం జరిగిందని పడాల పేర్కొన్నారు. కాకరపాడు సెంటర్లో గతంలో యూకో బ్యాంకు నిర్వహించ బడిన చోట జాతీయ అల్లూరి సీతారామరాజు యువజన సంఘానికి రాష్ట్ర ప్రభుత్వం 3 సెంట్లు స్థలం కేటాయించడం జరిగిందని, అక్కడే మల్లుదొర విగ్రహాన్ని, అలాగే రోడ్డు విస్తరణలో భాగంగా తొలగింపబడుతున్న అదే సెంటర్లో ఉన్న అల్లూరి విగ్రహాన్ని మల్లుదొర విగ్రహం ప్రక్కన ఏర్పాటు చేయడం జరిగిందని, పాడేరు ఐటీడీఏ పీవో వి. అభిషేక్ ఆవిష్క రిస్తారని, విశిష్ట అతిథిగా కొయ్యూరు తహసిల్దారు సిహెచ్. తిరుమలరావు హాజరవుతారని పడాల తెలి పారు. ఈ పాత్రికేయుల సమావేశంలో రాష్ట్ర అల్లూరి సీతారామరాజు యువజన సంఘం ప్రధాన కార్యదర్శి మాదేటి రవి ప్రకాష్, కార్యదర్శి సోమిరెడ్డి రాజు, కార్యవర్గ సభ్యుడు పల్లా భాస్కర్ మణి, పి.ఎస్. రవికాంత్ తదితరులు పాల్గొన్నారు.

కే కోటపాడు ఎస్సైగా లక్ష్మీనారాయణ

విశాలాంధ్ర - కే కోటపాడు : స్థానిక పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్గా డి.లక్ష్మీనారాయణ బాధ్యతలు తీసుకున్నారు. ఇప్పటివరకు ఇక్కడ పనిచేసిన ధనుంజయ్ సబ్బవరం స్టేషన్కు బదిలీ కాగా సబ్బవరం నుండి లక్ష్మీనారాయణ కే.కోటపాడు స్టేషన్కు బదిలీ అయ్యారు. శాంతి భద్రతల విషయంలో ప్రజలు తనకు సహకరించాలని ఆయన కోరారు.

భారత సేవా రత్న పురస్కారం అందుకున్న దూనబోయిన రమణ

విశాలాంధ్ర - చింతపల్లి : సామాజిక సేవల ద్వారా విశిష్ట సేవలు అందిస్తున్న చేయూత ట్రస్టు చైర్మన్ దూనబోయిన రమణను సత్కరించు కోవడం సంతోషంగా ఉందని తాసుబెల్లి ఫౌండేషన్ చైర్మన్ శంకర్ నాయుడు అన్నారు. ఆ ఫౌండేషన్ సిల్వర్ జూబ్లీ వారోత్సవాలలో భాగంగా పలు రాష్ట్రాలలో సామాజిక సేవలు చేస్తున్న వారిని గుర్తించి విశాఖపట్నం వేదికగా 28వ తేదీ ఆదివారం భారత సేవా రత్న పురస్కారాలు ప్రదానం చేస్తున్నామని, ఈ క్రమంలో భాగంగా కరోనా సంక్షోభ సమయంలో సామా జిక సేవలలో విశిష్ట సేవలు అందించిన చింతపల్లికి చెందిన దూనబోయిన రమణ కు భారత సేవా రత్న పురస్కారం వరించడం ఈ ప్రాంతానికి గర్వకారణం అన్నారు. ఈ సందర్భంగా తాసుబెల్లి ఫౌండేషన్ చైర్మన్ శంకర్ నాయుడుతో పాటు పౌండేషన్ సభ్యులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

జీవీఎంసీ దఫెదర్ల ఆత్మీయ కలయిక

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : ముడసర లోవలో జీవీఎంసీ దఫెదరలా అసోసియేషన్ ఆత్మీయ సమ్మే ళనం జరిగింది. ము ఖ్య అతిథులుగా జీవీఎంసీ డిప్యూటీ మేయర్ జియాన్ శ్రీధర్ పాల్గొన్నారు. అసిస్టెంట్ కమిషనర్ సిహెచ్ రామ నారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పలు నిర్ణయాలు తీసుకోవడం జరిగిందని, దఫేదార్ల సమస్యలపై జీవీఎంసీ కృషి చేస్తుందని ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ శ్రీధర్ హామీ ఇచ్చారు. జీవీఎంసీ లో పనిచేస్తున్న 150 మంది దఫదర్లు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి ఆడారి ఆర్థిక సాయం

విశాలాంధ్ర - పెందుర్తి : జీవీఎంసీ 92 వ వార్డు వెంకటాద్రి నగర్ ఎస్సీ బీసీ కాలనీలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్ తన సొంత నిధులు 60 వేలు ఆర్థిక సాయం అందించారు. ఆయన తరపున జివిఎంసి కోఆప్షన్ మెంబర్ బెహరా భాస్కరరావు, వైసిపి వార్డ్ అధ్యక్షుడు గునిశెట్టి శ్రీనివాసరావు ఆదివారం ఉదయం ఈ మొత్తాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సేవా సంఘం, బీమా భాయ్ మహిళా మండలి సభ్యులకు అందజేశారు. త్వరలో విగ్రహ నిర్మాణం చేపడతామని సంఘం సభ్యులు తెలియజేశారు.

ఘనంగా వైసీపీ నేత చిక్కాల జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - యస్.రాయవరం : జిల్లా వ్యవ సాయ సలహా మండలి చైర్మన్ వైసీపీ సీనియర్ నాయ కులు చిక్కాల రామారావు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వ హించారు. ఆయన పుట్టినరోజు సందర్భంగా మండలంలోని రేవు పోలవరం గ్రామం చెందిన వైసిపి నాయకులు చోడిపల్లి గోవింద ఆధ్వర్యంలో నక్కపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు రొట్టెలు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సైతారు పేట మిల్క్ సొసైటీ అధ్యక్షుడు వీసం వెంకటరమణ, వైసీపీ నాయకులు ఎరిపల్లి రమణ, చోడిపల్లి రమణ, మైలపల్లి శ్రీను, అప్పలరాజు, రాము పాల్గొన్నారు.

ఉక్కు నిర్వాసితులకు న్యాయం చేయండి

విశాలాంధ్ర - పెదగంట్యాడ : ఈరోజు పెదగంట్యాడ సి డబ్ల్యూ సి లో ఉక్కు నిర్వాసితుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన సమా వేశంలో సంఘ నాయకులు గొందేశీ సత్యారావు, పులి వెంకటరమణరెడ్డి, గొందేశీ మహేశ్వరరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పరిశ్రమల కోసమే మా యొక్క ఇల్లు, భూములు త్యాగం చేసిన నిర్వాసితులకు ఇప్పటికి 8500 మంది ఉపాధి కోసం ఎదురు చూస్తు తినడానికి తిండి లేక ఉద్యోగస్తుల ఇళ్లలో పాసి పనులు చేస్తూ దీన స్థితులో ఉన్నారని ఇలాంటి సమయంలో కేంద్రంలో బి జెపి ప్రభుత్వం స్టేటజికల్ సేల్ అనే భూసితో 100% ప్రైవేట్ కరణ అని ప్రకటించడంతో ఇల్లు భూములు కోలుపోయన నిర్వాసితులు వికట జీవులుగా మిగిలరని అన్నారు రేపు జరిగే పార్లమెంట్ సెక్షన్లో విశాఖ ఉక్కు ప్రైవేట్ కరణ విరామించుకొనేటట్లు ప్రకటన చేయాలని అన్నారు ఫిబ్రవరి 7,8 తేదిలలో చలో ఢిల్లీ కార్యక్రమం లో నిర్వాసితులు పెద్ద ఎత్తున పాల్గొ వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిట్టా రెడ్డి, యలమంచిలి చిన అప్పారావు, నందికి తాతారావు, నమ్మి రమణ, శ్రీముసిరి శ్రీనివాసరావు, నమ్మి అప్పలనాయుడు, కణితి అప్పలరాజు, పులి సోమారెడ్డి, గొందేశీ నాగిరెడ్డి, మద్ది అప్పలరాజు,ముద్దుర్తి శ్రీరామమూర్తి, ములకలపల్లి పెంటరావు, నమ్మి సింహాద్రి, పితాని రమణ పాల్గొన్నారు.

యూసిఐఎం చర్చ్ కాపరిగా 'సువార్త అమ్మ'

విశాలాంధ్ర - చింతపల్లి : స్థానిక యూ సిఐఎం చర్చ్ కాపరిగా " సువార్త అమ్మ " ను యూసిఐఎం చర్చ్ల ఫౌండర్ కేఆర్సింగ్ జర్మనీ బృందం సభ్యులతో కలిసి శనివారం నియమించారు. యూ సి ఐ ఎం చర్చ్ పాస్టర్ గా మన్య ప్రాంతంలో విశేష సేవలు అందించిన బ్రదర్ ప్రసాద్ పాస్టర్ గత నెలలో ప్రభువు సన్నిధికి చేరడంతో ఈ ప్రాంత ప్రజలకు ఆయన లేని లోటును భర్తీ చేసే క్రమంలో భాగంగా ఆయన సతీమణి కుంచే సువార్త అమ్మను ఆ చర్చ్ సంఘ కాపరిగా నియమించడమే గాక మండలంలో ఉన్న యూ సిఐఎం చర్చ్ లన్నింటికీ ఆమెనే సూపర్వైజర్గా నియమించారు. ఈ సందర్భంగా కేఆర్ సింగ్ మాట్లాడుతూ ప్రసాద్ పాస్టర్ లేని లోటు యూసిఐఎం చర్చ్లకే గాక, ముఖ్యంగా ఈ ప్రాంతీయులకు తీరనిదన్నారు. ఆయన లేని లోటును ఆయన సతీమణి సువార్త అమ్మ ద్వారా తీర్చాలన్నదే తమ అభిమతమని, అందులో భాగంగానే ఈ ప్రాంత ప్రజలకు చిరపరిచితులుగా ఉన్న ప్రసాద్ పాస్టర్ (లేటు) కుటుంబానికి సముచిత స్థానం కల్పించాలన్న లక్ష్యంతో ఆమెను చర్చ్ కాపరిగాను, యూ సి ఐ ఎం చర్చిలన్నింటికీ సూపర్వైజర్ గా నియమించడం జరిగిందని, సంఘ కాపరిగా ఆమె ఉండటం వలన ప్రసాద్ పాస్టర్ లేని లోటు కొంతవరకైనా తీర్చాలన్నదే తమ ఉద్దేశమని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘస్తులు కే పోతురాజు, రుత్తల సతీష్(అర్జున్), కంకిపాటి వీరన్న పడాల్ (బాబులు), చర్చ సంఘస్తులు, యువతి, యువకులు పాల్గొన్నారు.

టీడీపీ విజయానికి అందరం పనిచేయాలి

విశాలాంధ్ర - కె.కోటపాడు : పార్టీ ఆదేశానుసారం రాబోయే ఎన్నికల్లో అభ్యర్థి విజయానికి అందరం అంకితభావంతో పని చేయాల్సిన అవసరం ఉందని తెలుగుదేశంపార్టీ కె.కోటపాడు క్లస్టర్ ఇంచార్జి కన్నూరు సూర్య నారాయణ అన్నారు.టీడీపీ మాడుగుల ఇంచార్జీ పీవీజీ కుమార్ ఆదేశాల మేరకు మండలంలోని కింతాడ పంచాయతీ శివారు కూంద్రపువానిపాలెంలో ఆదివారం క్లస్టర్ సమావేశం జరిగింది. మండల టీడీపీ అధ్యక్షుడు రొంగలి మహేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సూర్యనారాయణ మాట్లాడుతూ పార్టీని నడిపించే వారి మార్గ దర్శకంలో యూనిట్,బూత్ ఇంచార్జీలు పనిచేసి ప్రజాభిమానం చూరగొనాలని, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. పార్టీ అభిమానులు, కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో సమిష్టిగా పనిచేయాలని సూర్యనారాయణ అన్నారు. మండల టీడీపీ అధ్యక్షుడు మహేష్ మాట్లాడుతూ టీడీపీ విజయమే లక్ష్యంగా, ఆశయంగా అందరం పనిచేయాలన్నారు.ఈ సమావేశంలో జడ్పీటీసీ మాజీ సభ్యుడు కశిరెడ్డి అప్పలనాయుడు, మండల టీడీపీ మాజీ అధ్యక్షుడు సబ్బవరపు రామునాయుడు, తదితరులు మాట్లాడుతూ పార్టీ విజయానికి రెట్టింపు ఉత్సాహంతో పని చేయాలని పిలుపునిచ్చారు . ఈ సమావేశంలో సీనియర్ నాయకులు బత్తి వెంకటరమణ, యూనిట్ ఇంచార్జీలు బోలెం బుల్లిదొర, యడ్ల రమేష్, యాళ్ల నాయుడు, రెడ్డి ప్రభాకర్, లెక్కల చంద్రరావు, క్లస్టర్ పరిధి బూత్ ఇంచార్జీలు తదితరులు పాల్గొన్నారు.

విశాఖ బీచ్లో హీరోయిన్ లావణ్య త్రిపాఠి సందడి

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : జాతీయ పరిశుభ్రత దినోత్సవ సందర్భంగా బీచ్ క్లీనర్ లావణ్య త్రిపాటి చేపట్టారు. హీరోయిన్ లావణ్య త్రిపాఠి తో పాటు వై.ఎం.సి వద్ద విస్తృతంగా బీచ్ ని వైజాగ్ వాలంటీర్స్ శుభ్రం చేశారు. అందమైన విశాఖ నగరంలో మరింత పరిశుభ్రంగా ఉంచాలి అని లావణ్య త్రిపాటి పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 2న డిస్నీ హాట్ స్టార్ రిలీజ్ కాబోతున్న మిస్ ఫర్ఫెక్ట్ వెబ్ సిరీస్ ను అందురు చూడాలి అని ఈ వెబ్ సిరీస్ లో పరిశుభ్రత పట్ల అంకితభావం కలిగిన మహిళగా తెరకెక్కారు. తను నటిచింన వెబ్ సీరీస్ హాట్ స్టార్ స్పెషల్ "మిస్ పెర్ఫెక్ట్ "ప్రమోషన్లో భాగంగా బీచ్ క్లీన్ కార్యక్రమంలో లావణ్య త్రిపాఠి పాల్గొన్నారు. వైజాగ్ వాలంటీర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన బీచ్ క్లీనింగ్ కార్య క్రమం లో మిస్ పర్ఫెక్ట్ టీం, డిస్నీ హాట్ స్టార్ వారు సంయుక్తంగా ఈ కార్యక్రమంలో బాగస్వాములు అయ్యారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ వైజాగ్ అంటే తనకు ఎంతో ఇష్టమని అనేక సూపర్ హిట్ సినిమాలు ఇక్కడే షూట్ చేశారని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలతో పాటు నగరాన్ని కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని సూచించారు. బీచ్ క్లీనింగ్ లో పాల్గొనడం ఎంతో సంతోషంగా వుందన్నారు.

దుమ్ము రేపుతున్న టిప్పర్లు

- రహదారి విస్తరణ పనులతో దెబ్బతింటున్న కాఫీ, మిరియాల తోటలు, ద్విచక్ర వాహనాలు

- దుమ్ము కారణంగా ఆరోగ్యాలు చెడిపోతున్నాయని ఆవేదన చెందుతున్న మన్యప్రాంతవాసులు

విశాలాంధ్ర - చింతపల్లి : రహదారి విస్తరణ పేరిట జరుగుతున్న పనులలో టిప్పర్లు దుమ్ము రేపుతున్నాయి. కేడీపేట నుంచి రంపుల, పెదవలస, రింతాడ. చింతపల్లి మీదుగా లోతుగెడ్డ జంక్షన్, రాజు పాకల లంబసింగి మీదుగా శరవేగంగా జరుగుతున్న రహదారి విస్తరణ పనులలో టిప్పర్ల తాకిడి ఎక్కువైంది. రహదారి విస్తరణకు సంబంధించి జరుగుతున్న ఈ పనుల వలన ఈ గ్రామాల గుండా ప్రయాణిస్తున్న వాహనాల రాకపోకలతో, ప్రయాణికులు, ద్విచక్ర వాహనదారులు, రహదారికి ఇరువైపులా ఉన్న గృహస్తులు, తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అంతేగాక రహదారికి ఇరువైపులా ఉన్న కాఫీ, మిరియాల తోటలు, ఇతర విలువైన వృక్ష సంపద తీవ్రంగా నష్ట పోవాల్సి వస్తుందని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రహదారి విస్తరణ పనుల వలన గృహాలు, దుకాణ సముదాయాలు తదితర వాటిని నష్టపోయిన కొంతమందికి నష్టపరిహారం చెల్లించినప్పటికీ ఈ రహదారి విస్తరణ పనుల వలన ప్రత్యక్షంగాను, పరోక్షంగాను నష్టపోతున్న వారికి ఇటువంటి నష్టపరిహారము చెల్లించక పోగా పలువురు అనారోగ్యాల బారిన పడుతున్నారు. పిక్క రాతిపై ప్రయాణించడం వలన ద్విచక్ర వాహనాలు అనతి కాలంలోనే మూలకు చేరుతున్నాయని స్థానిక వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

30న భారత్ ఇంగ్లాండ్ క్రికెటర్లు వైజాగ్ రాక

2 నుంచి జరగనున్న టెస్టు మ్యాచ్కు ఏర్పాట్లు సిద్ధం

అభివృద్ధి పనులను పరిశీలించిన ఏసీఏ కార్యదర్శి ఎస్.ఆర్.గోపినాథ్రెడ్డి

విశాలాంధ్ర - పీఎంపాలేం : భారత్ఇంగ్లాండ్తో రెండో టెస్టు మ్యాచ్కు విశాఖపట్నంలోని డాక్టర్ వైఎస్సార్ ఏసీఏ వీడీసీఏ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం వేదిక కానున్న దృష్ట్యా ఇప్పటికే ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు ఏసీఏ కార్యదర్శి ఎస్.ఆర్.గోపినాథ్రెడ్డి వెల్లడించారు. వచ్చే నెల 2 నుంచి 6వ తేదీ వరకు నిర్వహించనున్న టెస్టు మ్యాచ్లో భాగంగా భారత్ ఇంగ్లాండ్ జట్ల ఆటగాళ్లు హైదరాబాద్ నుంచి విమానంలో ఈ నెల 30న మధ్యాహ్నం 2.10 గంటలకు బయలుదేరి 3.25 గంటలకు విశాఖపట్నం చేరుకుంటారని ఏసీఏ కార్యదర్శి ఎస్.ఆర్. గోపినాథ్రెడ్డి తెలిపారు. వారి వెంట మ్యాచ్ అధికారులు, ఇతర సిబ్బంది రానున్నట్లు పేర్కొన్నారు. మ్యాచ్ నిర్వహణలో భాగంగా స్థానిక స్టేడియంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులను ఏసీఏ ట్రెజరర్ ఎ.వి.చలంతో కలిసి ఆయన ఆదివారం పరిశీలించారు. స్టేడియం లోపల, బయట చేపడుతున్న పనులను రెండు రోజుల్లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. స్టేడియం పరిసర ప్రాంతాల్లో పోలీసుల సమన్వయంతో అవసరమైన భద్రతాపరమైన చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. వాహనాల పార్కింగ్ వద్ద తగిన సిబ్బందిని నియమించి ప్రేక్షకులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. రోజుకు 2 వేల మంది చొప్పున 5 రోజులకు 10 వేల మంది విద్యార్థులకు ఉచిత ఎంట్రీ ఇవ్వనున్న దృష్ట్యా వారి ఐడీ కార్డులను పరిశీలించి స్టేడియంలోకి పంపాలన్నారు. అదేవిధంగా రోజుకు 2,850 మంది చొప్పున 5 రోజులకు 14,250 మంది రాష్ట్రంలో ఉన్న క్లబ్ క్రీడా కారులకు ఉచిత ఎంట్రీ ఇవ్వనున్నట్లు ఏసీఏ కార్యదర్శి ఎస్.ఆర్.గోపినాథ్రెడ్డి తెలిపారు.

వెంకటాద్రిని దర్శించుకున్న రష్యా భక్తులు

విశాలాంధ్ర - పెందుర్తి : ఉత్తరాంధ్ర తిరుపతిగా భాషలుతున్న పెందుర్తి వెంకటాద్రిని ఆదివారం ఉదయం రష్యాకు చెందిన పలువురు భక్తులు దర్శించుకున్నారు. వేంకటేశ్వర స్వామి వైభవం గురించి, భక్తుల ద్వారా జరిగే కైంకర్యాలు, సేవల గురించి తెలుసుకుని, ఇక్కడి భక్తులే కాకుండా, దేశ విదేశాల నుండి భక్తులు తరలి వస్తుంటారు. అందులో భాగంగా వెంకటాద్రి వ్యవస్థాపకులలో ఒకరైన మాష్టార్ ఈకే సంస్థ అధ్యక్షులు అనంత కృష్ణ ద్వారా స్వామి వారి ప్రాశస్త్యాన్ని తెలుసుకుని, రష్యా నుండి భక్తులు పెందుర్తి వచ్చి స్వామిని దర్శించుకున్నారు. స్వామి సన్నిధిలో సాముహిక పురుష సూక్త పారాయణ చేసారు. కొండపై గల వైబ్రేషన్స్ కి, ప్రశాంత వాతావరణానికి ముగ్ధులైనారు. అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను తెలుసుకుని ఆనందపడ్డారు. ఇక్కడ స్వామిని దర్శించుకోవడం తమ అదృష్టంగా భావిస్తున్నామని రష్యా భక్తులు వెల్లడించారు.

సైకో జగన్‌రెడ్డిని ఓడించడానికి ప్రజలే సిద్ధంగా ఉన్నారు

పీలా గోవింద సత్యనారాయణ

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిన సైకో జగన్ రెడ్డిని ఓడించడానికి ప్రజలే సిద్ధంగా ఉన్నారు అని మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా గోవింద సత్యనారాయణ ఆరోపించారు. మండలంలో సంపతిపురం పంచాయతీ, చిన సంపతిపురం గ్రామంలో భవిష్యత్తుకు గ్యారెంటీ- బాబు శ్యూరిటి కార్యక్రమం ఆదివారం జరిగింది. పాల్గొన్న పీలా మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి నష్టపోయిన రైతులు, ఉద్యోగాలు రాని యువత, మహిళలే టీడీపీ స్టార్ క్యాంపెయినర్లు అని అన్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే ఇంటింటికి ఉచితంగా కుళాయి కనెక్షన్లు ఇస్తాం అని హామీ ఇచ్చారు. సందర్భంగా ఇంటింటికీ వెళ్లి భవిష్యత్తుకు గ్యారెంటీ రిజిస్ట్రేషన్లు చేసి పథకాలను ప్రజలకు, మహిళలుకు వివరించారు. రాష్ట్రంలో జరుగుతున్న ల్యాండ్ ,సాండ్, మాఫియాలకు జగన్ రెడ్డే బ్రాండ్ అంబాసిడర్ అని అన్నారు.ఓటమి భయంతోనే జగన్ మోహన్ రెడ్డి తన ఎమ్మెల్యేలను ట్రాన్స్ఫర్ చేస్తున్నాడు అని ఎద్దేవా చేశారు. టీడీపీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం అని, టీడీపీ అధికారంలోకి రాగానే ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తాం అని హామీ ఇచ్చారు. రాష్ట్రానికి పట్టిన వైకాపా జబ్బుకు టీడీపీ- జనసేన పోతే వ్యాక్సిన్ అన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవ్వగానే పెంచిన కరెంట్, గ్యాస్, పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గిస్తాం అని అన్నారు.చంద్రబాబు నాయుడు పాలన కోసం రాష్ట్ర ప్రజలందరూ ఎదురు చూస్తున్నారు అని అన్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే భవిష్యత్తుకు గ్యారెంటీ పథకాలను అర్హులందరికీ అందిస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నంబారు నాగమణి, ఎంపీటీసీ కడిమి గణేష్, పార్టీ నాయకులు నంబారు శ్రీను, వైస్ సర్పంచ్ వెంకటలక్ష్మీ, షేక్ బేబీ, ముప్పిన శ్రీను, వార్డు సభ్యుడు నక్కా రాజు, పచ్చికూర రాము, వేగి గోపీకృష్ణ, సిద్ధిరెడ్డి శ్రీనివాసరావు, కాండ్రేగుల సతీష్, ఎత్తున పాల్గొన్నారు.

రూ.11 కోట్ల వైఎస్ఆర్ ఆసరా నిధులు విడుదల

విశాలాంధ్ర - పద్మనాభం : మండలంలోని పద్మనాభం మండల మండల కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన మహిళా సంఘాల రుణమాఫీ ప్రత్యక్ష సమావేశానికి ఆదివారం స్థానిక శాసనసభ్యులు ఎం శ్రీనివాసరావు పాల్గొని ప్రసంగించారు, నాలుగో విడత రుణమాఫీ చెక్కును మహిళలు అందజేస్తూ ఆయన ప్రసంగించారు. మహిళా శక్తి చాలా గొప్పది మహిళలు అంటేనే చిన్నచూపు చూసే రోజులు పోయాయన్నారు. రాష్ట్రంలో ప్రతి మహిళ ఆర్థిక ఇబ్బందులు లేకుండా ఉండాలని మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నాలుగో విడతలగా మహిళలు తీసుకున్న రుణాలు ఆయనే స్వయంగా బ్యాంకులకు జమ చేసి రుణ విముక్తులను చేశారని ఆయన అన్నారు. అనేక సంక్షేమ పథకాలను రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి చేరే విధంగా ఆయన చర్యలు తీసుకున్నారన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఘనత మన ముఖ్యమంత్రి అన్నారు. మండలంలో 22 పంచాయితీల్లో 1186 గ్రూపులు లో ఉన్న మహిళా సభ్యులు 12,575 మందికి. నాలుగో విడతలో 11 కోట్ల రూపాయలు రుణమాఫీ చేశారన్నారు 43 కోట్లు చేయడం జరిగిందన్నారు. మహిళా సంఘాన్ని ఆధారంగా తీసుకొని బ్యాంకులో తీసుకున్న రుణాన్ని ప్రతి మహిళ వివిధ రూపాల్లో ఉపయోగించుకుని తిరిగి చెల్లించుకునే విధంగా ఉండాలని సూచించారు. అటువంటప్పుడే మహిళలు ఆర్థికంగా ప్రయోజనం పొందుగలుగుతారన్నారు. ఈ సమావేశంలో కొంతమంది మహిళలు ప్రత్యేకంగా మాట్లాడారు జగన్ ప్రభుత్వం మళ్లీ రావాలని వారు కోరారు. అనంతరం నూతనంగా నిర్మించిన మహిళా మార్ట్ ను ప్రారంభించారు. మహిళలు మరింత ఆర్థికంగా ఎదగాలని అని అన్నారు. ఈ మహిళా మార్ట్ ద్వారా కొంతమంది మహిళలకు ఉపాధి అవకాశాల దొరుకుతాయని ప్రతి మహిళా ఈ మార్ట్ సద్వినియోగపరచుకోవాలని అన్నారు. ఈ యొక్క కార్యక్రమానికి జడ్పీ వైస్ చైర్మన్ సుంకర గిరిబాబు ,స్థానిక ఎంపీపీ కే రాంబాబు, మండల వైసీపీ అధ్యక్షుడు కోరాడ లక్ష్మణరావు మండలంలోని ప్రజాప్రతినిధులు మండల స్థాయి అధికారులు ద్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి కొణతాలను కలిసిన మాడుగుల జనసేన నాయకులు

విశాలాంధ్ర - వి. మాడుగుల : మాజీ మంత్రి కొణతాల రామకృష్ణను మాడుగుల జనసేన పార్టీ నాయకులు ఆదివారం విశాఖ మర్యాదపూర్వకంగా కలిశారు. అదే విధంగా నగర అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్‌ను కూడా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో దాసరి అచ్యుతరావు, దయా యాదవ్, పడాల శ్రీనివాస్, మల్ల వరహాలబాబు, దండి రమణ, పల్లా రాజు, వీరవిల్లి కొండలరావు తదితరులు ఉన్నారు.

గణబాబు సమక్షంలో పశ్చిమంలో తెలుగుదేశం పార్టీలో భారీ చేరికలు

విశాలాంధ్ర - మల్కాపురం : పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గణబాబు సమక్షంలో 40వ వార్డులో ఆదివారం గణేష్ మిశ్రా ,అశోక్, రమణ, కమల్, శంకర్, 40 వార్డు వైఎస్ఆర్సిపి మహిళా అధ్యక్షురాలు కుమారి మరియు మరికొందరు షిప్ యార్డ్ కాలనీ, ఏ.కే.సి కాలనీ, జయేంద్ర కాలనీ, నేవల్ పార్క్ ప్రాంతాల నుండి స్థానిక టిడిపి నాయకులు ఆర్ఆర్ రాజు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీ చేరిన వారందరికీ పార్టీ కండువా కప్పి సాధారంగా పార్టీలోకి ఆహ్వానించిన గణబాబు ఈ కార్యక్రమంలో 40 వార్డు నాయకులు రామారావు నానాజీ సురేష్, కనకరాజు, నూకరాజు, పాపారావు, మరియు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జీవీఎంసీ ఏడీసీగా జేసీ విశ్వనాథన్ ....

విశాఖ జిల్లా జాయింట్ కలెక్టర్‌గా మయూర్ అశోక్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : రాష్ట్ర వ్యాప్తంగా పలువురు ఐ ఏ ఎస్ అధికారులను రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల విధుల్లో భాగంగా బదిలీ చేసింది. విశాఖ జిల్లా జాయింట్ కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న కెఎస్ విశ్వనాథన్‌ను జివిఎంసి అడిషనల్ కమిషనర్ గా బదిలీ చేసింది. విజయనగరం జాయింట్ కలెక్టర్ గా పనిచేసి విశాఖ జాయింట్ కలెక్టర్ గా కె. మయూర్ అశోక్ నియమితులయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం చాలా ఏళ్ల తర్వాత ఐఏ ఎస్ హోదా కలిగిన అధికారిని జీవీఎంసీ కి అదనపు కమిషనర్‌గా నియమించింది.

ఓఎస్‌జి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు శివకు ఘన సత్కారం

విశాలాంధ్ర - పద్మనాభం : గంభీరం పంచాయతీలో గల ఓఎస్‌జి ఫౌండేషన్ వ్యవసాపకుడు భారత్ సేవా రత్న అవార్డు నీ తాసుబెల్లి ఫౌండేషన్ 25 సంవత్సరాలు పూర్తి చేసుకుని ఈ సందర్భంగా సమాజంలో నిస్వార్థ సేవలు చేస్తూ కరోనా సంఘం నుంచి ఎంతో మందికి వైద్యం రక్తం అభాగ్యులు అందిస్తూ ఉన్న సంస్థల్లో ఒకరైన ఓ ఎస్ జి ఫౌండేషన్ గుర్తించి ఈ రోజు సత్కరించారు. ఈ సందర్భంగా ఓ ఎస్ జి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు శివ మాట్లాడుతూ ఇది నా ఒక్క ఘనత కాదు ఇది అంత ఫౌండేషన్ సభ్యులు కలిసికట్టుగా చేస్తున్న నిస్వార్థ సేవకు వచ్చిన పురస్కారం అని ఈ సందర్భంగా సంస్థ సభ్యులందరినీ కొనియాడారు ఈ పురస్కారం వల్ల మరింత బాధ్యత పెరిగి సేవ చేసేందుకు ఇది ఒక చక్కని ప్రోత్సాహం అని వివరించారు.

అక్రమంగా తరలిస్తున్న రూ.25 లక్షల గంజాయి పట్టివేత

ఒకరి అరెస్టు, పరారీలో మరొకరు

విశాలాంధ్ర - చింతూరు : చింతూరు అడిషనల్ ఎస్పీ రాహుల్ మీనా ఆదేశాల మేరకు సీఐ గజేంద్ర కుమార్ పర్యవేక్షణలో మోతుగూడెం ఎస్ఐ గోపాల్ రావు ఆదివారం మోతుగూడెం పోలీస్ స్టేషన్ ముందు వాహనాలు తనిఖీ చేస్తుండగా అంబులెన్స్‌లో తరలిస్తున్న 500 కేజీల గంజాయి పట్టుకున్నారు. ముందస్తు సమాచారం మేరకు పోలీస్ స్టేషన్ నందు తన వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా ఈ గంజాయిని పట్టుకున్నారు. సంబంధం ఉన్న ఒరిస్సా రాష్ట్రం గుర్రలుర్ గ్రామానికి చెందిన రామారావు ను అరెస్ట్ చేసినట్లు పోలీసులు మరో వ్యక్తి పరారైనట్లు తెలిపారు.రానున్న అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రతిరోజు వాహనాలు తనీకి నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది రాజేశ్వరరావు, రవిచంద్ర, రమేష్, శ్రీను, రాజు తదితరులు పాల్గొన్నారు.

జగన్‌ను ఓడించేందుకు జనం సిద్ధం

విశాలాంధ్ర - వి.మాడుగుల : ఆంధ్ర రాష్ట్ర ప్రజలు వైసీపీ ప్రభుత్వంపై పూర్తిగా విశ్వాసం కోల్పోయి జగన్‌ను ఓడించేందుకు జనం సిద్ధంగా ఉన్నారని మాడుగుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు పైలా ప్రసాదరావు విమర్శించారు. మాడుగుల మండలం జమ్మాదేవిపేట క్లస్టర్-3పరిధి లో క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జి ఇంటిగ్రేటెడ్ శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పైలా ప్రసాదరావు మాట్లాడుతూ బాబు షూరిటీ భవిష్యత్ గారంటీ కార్యక్రమాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని, బూత్ ఏజెంట్ లు అప్రమత్తంగా ఉండి దొంగ ఓట్లను తొలగించి అర్హులైన కొత్త ఓటర్ల ను చేర్పించాలని తెలిపారు. వైసీపీ పని ఇక అయిపోయిందని, ఆ పార్టీకి ఎన్నికల్లో పోటీ చేయడానికి అభ్యర్థులు కూడా దొరకటం లేదని రేపు జరగబోయే కురుక్షేత్ర ధర్మ యుద్దంలో టీడీపీ, జనసేన పార్టీల గెలుపు తథ్యమని అన్నారు. విశాఖలో రూ.40 వేల కోట్ల విలువైన భూములు కబ్జా చేసి, ఉత్తరాంధ్ర సుజల ప్రవంతిని నాశనం చేసి..జగన్ రెడ్డి ఉత్తరాంధ్రకు చేసిన ద్రోహాలను ప్రజలు గుర్తించారని అన్నారు. ఫీజు రాయింబర్స్ మెంట్ చంద్రబాబు 16 లక్షల మందికి ఇస్తే దాన్ని వైసీపీ ప్రభుత్వం 8 లక్షల మందికి కోత కోసిందని అన్నారు. ఉపాధ్యాయ నియామకాలు చేయకుండా విద్యా ప్రమాణాల్లో ఏపీని 3వ స్థానం నుండి 19వ స్థానానికి దిగజార్చారని విమర్శించారు. పెట్రోల్ డీజిల్ ధరల్లో దేశంలోనే ఏపీలో అధిక రేట్లు ఉన్నాయని ఆరోపించారు అంగన్వాడీలకు చంద్రబాబు రూ.6,300 పెంచితే వీరు కేవలం రూ.1000 మాత్రమే పెంచారని, హామీ ప్రకారం తెలంగాణ వలే జీతాలు అడిగిన అంగన్వాడీ మహిళలలపై దాడులు చేశారని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు అద్దిపల్లి జగ్గారావు, క్లస్టర్ ఇంచార్జి పుప్పాల రమేష్, మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ఉండూరు దేముడు, యూనిట్ ఇంచార్జిలు ఇంచార్జి లు మజ్జి బాబ్జి, సుంకర సింహాచలం నాయుడు, జెర్రిపోతుల సూర్యనారాయణ, కల్యాణ చక్రవర్తి, నందారపు సన్యాసిరావు, మండల తెలుగు యువత అధ్యక్షులు వడ్డీ రాజకుమార్, బూత్ ఇంచార్జిలు, తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా పని చేయాలి : తెదేపా రెబల్ అభ్యర్థి అబ్రహం

విశాలాంధ్ర - హుకుంపేట : అరకు నియోజకవర్గంలో గెలుపై లక్ష్యంగా నాయకులు పని చేయాలని మాజీ ఎస్టి ఎస్సి కమి షన్ సభ్యుడు, తెదేపా రెబల్ అభ్యర్థి సివేరి అబ్రహం పేర్కొన్నారు. మండలంలో కొంతిలి కోలాని వద్ద నాయకులతో సమావేశమైయ్యారు. ఈ సదర్భంగా ఆయన మా ట్లాడుతూ నియోజకవర్గంలో ప్రజల కోరిక మేరకు తెదేపా రెబల్ అభ్యర్థి గా రానున్న ఎన్నికల్లో పోటీ చేస్తు న్నానని దీనిని గుర్తించి గెలి పించాలని ఆయన కోరారు. గతం లో నియోజకవర్గంలో దివంగత నేత సివేరి సోమ వెంట ఉన్న నాయకులు నేడు పార్టీ నిర్ణయంతో పని లేకుండా స్వాతంత్ర అభ్యర్థిగా నిల వాలని అత్యధిక మేజార్టీతో గెలిపిస్తామని హామీ ఇవ్వ టంతోనే పోటీకి వస్తు న్నానని పేర్కొన్నారు. అరకు నియో జకవర్గంలో తండ్రి సోమ చేసిన అభి వృద్ధి నేడు చేసేందుకు వస్తున్నానని ప్రజల ఆశీర్వదాలు కావాలని ఆయ న కోరారు. ఈ కార్యక్రమంలో తీగల వలస మాజీ సర్పంచ్ పల్టాసింగి కామేశ్వరరావు, వార్డు మెంబర్ వెంకట్, టిడిపి సీనియర్ కార్యకర్త అన్న పూర్ణ, మండల టిడిపి నాయకులు స్వామి, త్రినాథ్, నవీన్, సుందర్రావు, సురేష్, కృష్ణ, భీమరాజు, పలువురు తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మా ఇళ్ల పట్టాలు ఎప్పుడు ఇస్తారు : ఎమ్మెల్యే అవంతిని నిలదీసిన స్థానికులు

విశాలాంధ్ర - ఆనందపురం : ఇళ్ల పట్టాలు అందించి మాకు గూడు కల్పించిన ప్రభుత్వం నాయకులు పట్టించుకోవడంలేదని వేములవలస సచివాలయం పరిధి ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ శాసనసభ్యులను నిలదీశారు వివరాల్లోకి వెళితే గత నాలుగు సంవత్సరాలు కాలం నుండి వేములవలస, బీపీ కల్లాలు గ్రామంలో జగనన్న కాలనీ ఊసే లేదని పట్టాలు ఎప్పుడు పంపిణీ చేస్తారని ఆదివారం భీమిలి శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ను స్థానికులు నిలదీశారు. ఆదివారం మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభించిన మొత్తం శ్రీనివాసరావును వేములవలస లో జరిగిన కార్యక్రమంలో స్థానికులు పతివాడ గోపాలరావు, బసవయ్య తదితరులు శాసనసభ్యులను ఇళ్లపట్టాల విషయమై అడిగారు. లబ్ధిదారులను ఎంపిక చేసి రెండు సంవత్సరాలు గడుస్తున్న నేటికీ ఇల్లు పట్టాలు మంజూరు కాలేదని తెలిపారు. దీనికి స్పందించిన శాసనసభ్యులు త్వరలోనే పట్టాల మంజూరు చేసి స్థలాల అప్పగిస్తానని హామీ ఇచ్చారు.

నిలువ నీడలేని కుటుంబానికి అండగా ఉంటాం : జమాల్ ఖాన్ ట్రస్ట్

విశాలాంధ్ర - ఎటపాక : అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం నెల్లిపాక గ్రామం లో గత మూడు సంవత్సరాల క్రితం మిరియాల. పార్వతి నివాసగృహం(పూరి ఇల్లు) కాలిపోవడంతో వారి కుటుంబం రోడ్డున పడ్డది, ఆ కుటుంబ సభ్యులు రెవెన్యూ అధి కారులకు తెలియపరిచిన కానీ నేటి వరకు ఎటువంటి సహాయ సహకారాలు అందలేదని, ఆ కుటుంబ పరిస్థితి గమనించిన చింతూరు డివిజన్ ప్రజాశక్తి రిపోర్టర్ గా పనిచేస్తున్న షాజహాన్, జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ డాక్టర్. జమాల్ ఖాన్ కు తెలియజేయగా ఆదివారం నెల్లిపాక గ్రామం ఎస్సీ కాలనీకి చెందిన మిర్యాల .పార్వతి కుటుంబీకులకు ఇంటిని నిర్మాణ బునిమిత్తం రేకులు, పైపులు ,30 వేల రూపాయల నగదు కుటుంబ సభ్యులకు అందజేశారు, ఆ కుటుంబ సభ్యులు జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్. ఇంచర్గ్ సుబహాని రుణపడి ఉంటామని అన్నారు.

లాభార్జనలో ఇసుక వ్యాపారులు

విశాలాంధ్ర - దుంబ్రిగూడ : మండలంలోని ఇసుక వ్యాపారస్తుల లాభర్జనకు హద్దు అదుపు లేకుండా పోతుంది.దీని కారణంగా ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతుంది. దీనికి తోడుగా గిరిజనులకు ప్రభుత్వం మంజూరు చేసిన గృహ నిర్మాణాలకు గిరిజనులు ఇసుక కావాలన్నా అదే రేటు ప్రభుత్వం ద్వారా నిర్మాణాలు చేపట్టిన భవనాలు కూడా అదే రేటుతో ఇసుక ను విక్రయల సాగిస్తుండడంతో గృహ నిర్మాణ గిరిజనులు ఆందోళన చేద్దావలసిన పరిస్థితి ఏర్పడుతుంది. దీంతోపాటు ఇసుక చోరులు ఎక్కడపడితే అక్కడ ఇసుకను నిలువ చేసుకుంటూ విక్రయాలు సాగిస్తున్నారు. అరికట్టాల్సిన రెవిన్యూ శాఖ అధికారులు పట్టీ పట్టనట్లు వ్యవహరించడంపై గిరిజనులు పలు అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. ఏదేమైనాప్పటికీ ఇసుక చోరులపై రెవెన్యూ శాఖ అధికారులు అడ్డుకట్ట వేయాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని మండల గిరిజనులు కోరుతున్నారు.

మన భవిష్యత్ కోసమే బాబు షూరిటీ ..భవిష్యత్ గ్యారెంటీ

విశాలాంధ్ర - కూర్మన్న పాలెం : రాష్ట్ర భవిష్యత్ కోసమే బాబు షూరిటీ భవిష్యత్ గ్యారంటీ అని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, జీవీఎంసీ స్థానిక కార్పొరేటర్ బోండా జగన్నాథం అన్నారు. ఆదివారం జీవీఎంసీ 87 వార్డు వడ్లపూడి నిర్వశిత కాలనీ లో బాబు షూరిటీ -భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ హయాంలో రాష్ట్ర అభివృద్ధి సాధ్యమైంది అని. అటు అభివృద్ధి ఇటు సంక్షేమంతో ముందుకు సాగిందని ఐటీ రంగంలోనూ స్కిల్ డెవలప్మెంట్ లోను అనేకమంది అత్యున్నతమైన దేశాల్లో ఉద్యోగాల పొంది స్థిరపడ్డారని ప్రస్తుత ప్రభుత్వం కక్ష సాధింపులు కేసులతో రౌడీయిజంలొ లిక్కర్. ఇసుక. గంజాయి మాఫియాలో రాష్ట్రన్ని మొదటి స్థానంలొ నిలబెట్టిన ఘనత దక్కుతుంది అని హేద్దేవా చేశారు. ఒక్క ఛాన్స్ తో వచ్చిన వైసీపీ రాష్ట్ర ప్రజల్ని భయభ్రాంతులకు గురి చేస్తుందని అన్నారు. బంగారు భవిష్యత్ చంద్ర బాబు జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ తోను సాధ్యమాని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో వార్డ్ అధ్యక్షులు రాజన్ రాజ్, జిల్లానాయకులు కర్రి కన్నారావు, వర్రే రాంబాబు,పి వి ఎస్ మూర్తి, కన్నమ్మ రెడ్డి సింహాచలమ్మ. మూర్తి గారు జనసేన నాయకులు మజ్జి అప్పారావు. కోరుకొండ శ్రీధర్. ఎస్ అప్పారావు.తెలుగుదేశం నాయకులు బొండా అప్పలనాయుడు, సిరిసిపల్లి అప్పలరాజు. మింది రామారావు.కర్రి కృష్ణ, కర్రీ నాగరాజు, గోవిందా, సంద్రన రాజేష్.అచ్చిబాబు,కనక తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన శాసనసభ్యులు అవంతి

విశాలాంధ్ర - అనందపురం : భీమిలి శాసనసభ్యులు ముత్తం శెట్టి శ్రీనివాసరావు గడపగడపలో మన ప్రభుత్వం ద్వారా చేసిన పనులకు మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలను ఆదివారం భీమిలి శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ప్రారంభించారు. వేములవలస లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా 20 లక్షల తోనూ లోడగలవానిపాలెం 20 లక్షలతో గంభీరం 20 లక్షల రూపాయలతో, ఏర్పాటు చేసిన సిసి రోడ్లను ప్రారంభించారు. జల జీవన మిషన్ ద్వారా పెద్దిపాలెంలో కోటి 6 లక్షలు ఎల్వి పాలెంలో 74 లక్షలు గంభీరంలో కోటి 22 లక్షల రూపాయలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అడప లవరాజు ఈవోపీఆర్డి రామారావు, వేములవలస బిపి కల్లాలు పెద్దిపాలెం ఎల్.వి పాలెం సర్పంచులు లంక కొండమ్మ, కోన పైడిరాజు, బావిశెట్టి భారతమ్మ, లోడగల రాజేశ్వరి, పార్టీ ప్రెసిడెంట్ బంక సత్యం, జడ్పిటిసి కోరాడ వెంకటరావు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకట్రావు, వైస్ ఎంపీపీ పాంద్రంకి శ్రీను, బొట్ట ధనలక్ష్మి రామకృష్ణ, ఎంపీటీసీ రౌతు శ్యామల వెంకటరావు, కోరాడ కృష్ణకుమారి రాంబాబు, మణిశంకర్ నాయుడు, మహంతి శివాజీ, బిఆర్ బి.నాయుడు, కోరాడ అప్పలస్వామి నాయుడు, లోడగల రమణ, కోన శ్రీను, చందక అప్పల స్వామి రౌతు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

పూర్వవిద్యార్థుల అపూర్వ కలయిక

విశాలాంధ్ర - అనందపురం : ఆనందపురం జిల్లా పరిషత్ పాఠశాలలో 2000-01 సంవత్సరంలో పదోతరగతి విద్యార్థుల ఆత్మీయ సమావేశం ఆదివారం స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో జరిగింది. ఈ మేరకు అనాటి ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులును పాఠశాలకు ఆహ్వా నించారు. అనంతరం ఉపాధ్యాయులను సన్మానించారు. 20 ఏళ్ల కాలంలో విద్యార్థుల 20 సంవత్సరాలు కాలంలో తమ అనుభవాలు, జరిగిన సంఘటనలు గుర్తు చేసుకున్నారు. ఉన్నత శిఖరాలు చేరుకున్న పలు విద్యార్థులను కమిటీ సభ్యులు అభినందించారు. కాగా 2000-01 విద్యార్థుల గుర్తుగా చదువుకున్న పాఠశాలకు 20 సీలింగ్ ఫ్యానులు అంద చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సన్యాసిరావు, ఉపాధ్యాయులు సన్యాసిరావు, ప్రసాద్, అప్పలరాజు, శేషగిరిరావు, సురేష్, భీమిలి శ్రీను, నారాయణమూర్తి, శ్రీను, రమణ, ఉపాధ్యాయుల విద్యార్థులు పాల్గొన్నారు.

అంగన్వాడీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర - జీకేవీధి : జికేవీధి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న మినీ అంగన్వాడీ కార్యకర్తా1, అంగన్వాడీ ఆయా1 పోస్టులకు అర్హులైన గిరిజన మహిళా అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని సిడిపిఒ ఎ.లక్ష్మీదేవి తెలిపారు. మండలంలో రాళ్లగెడ్డలో మినీ అంగన్వాడీ కార్యకర్త, ఎర్రచెరువులలో ఆయా పోస్టులు ఖాళీలు ఉన్నాయన్నారు. అర్హులైన అభ్యర్థులు వచ్చే నెల 10వ తేదీ లోగా సిడిపిఒ కార్యాలయంలో దరఖాస్తులు అందించాలని సూచించారు.

భరోసా, బలమైన నాయకుడు చిక్కాల రామారావు : మంత్రి గుడివాడ అమర్నాథ్

ఘనంగా చిక్కాల రామారావు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - పాయకరావుపేట : జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్, వైసిపి మండల అధ్యక్షులు చిక్కాల రామారావు నియోజక వర్గంలో భరోసా, బలమైన నాయకుడని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. చిక్కాల రామారావు జన్మదిన వేడుకలు పాయకరావుపేట మండలంలోని ఆయన స్వగ్రామమైన పెంటకోటలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సమక్షంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చిక్కాల రామారావుకు మంత్రి అమర్నాథ్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జరిగిన పుట్టినరోజు వేడుకల్లో మంత్రి అమర్నాథ్, ఎమ్మెల్యేలు గొల్ల బాబురావు, కంబాల జోగులు, వైసిపి అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్ సమక్షంలో కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ గడచిన ఎన్నికల్లో ఎమ్మెల్యే గొల్ల బాబూరావు జిల్లాలో అత్యధిక మెజార్టీతో గెలుపొందారని తెలిపారు. గొల్ల బాబూరావు ఎమ్మెల్యేగా గెలుపొందటానికి పాయకరావుపేట మండలంలో అధిక ఓట్లు వైసీపీకి రావటమేనని, దీనికి కారణం చిక్కాల రామారావు అని కొనియాడారు. చిక్కాల రామారావు లాంటి నాయకుడు మండలానికి ఒకరు ఉంటే రాష్ట్రంలో 175 నియోజకవర్గాల్లో వైసిపి విజయం సాధిస్తుందని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో కూడా వైసీపీ అభ్యర్థిని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నమ్ముకున్న వారి అభివృద్ధికి కృషి చేస్తారని, అందుకు ఉదాహరణ ఎమ్మెల్యేగా ఉన్న గొల్ల బాబురావును ఢిల్లీకి పంపిస్తారని వాగ్దానం చేశారని తెలిపారు. 70 రోజులు కష్టపడితే వైసిపి మరల అధికారంలోకి వచ్చి, జగన్మోహన్ రెడ్డి రెండవసారి ముఖ్యమంత్రి అవుతారని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికల శంఖారావం పూరించిన తర్వాత ప్రతిపక్ష పార్టీకి ఏం చేయాలో అర్థం కావటం లేదన్నారు. ఎమ్మెల్యేలు గొల్ల బాబురావు, కంబాల జోగులు, వైసీపీ జిల్లా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్ తదితరులు చిక్కాల రామారావు గురించి కొనియాడారు. ఈ సందర్భంగా పలువురు చిక్కాల రామారావును గజమాలతో, కిరీటాలతో ఘనంగా సత్కరించారు. కుమారపురం గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు నీలాపు బాలకృష్ణ రెడ్డి నాగలి, కిరీటం, శాలువాతో చిక్కాల రామారావుని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సతీష్, సప్తగిరి హేచరీస్ అధినేత పెదబాబు, మలసాల భరత్, వైసిపి జిల్లా ప్రచార కమిటీ విభాగం అధ్యక్షులు దగ్గుపల్లి సాయిబాబా, జడ్పిటిసి లంక సూర్యనారాయణ, ఇసరపు తాతారావు, కొంతం నరేష్ (దివాణం), దేవవరపు రాజేష్ ఖన్నా, పన్నీరు పాపారావు, కోడా కోటేశ్వరరావు, ఎల్. చంద్రావు, త్రిపర్ణ శ్రీను, జె. శేషారత్నం, బి. శ్రీదేవి, పిరాధి రాజు, సలికే అచ్చిరాజు, జొన్నకూటి సూరిబాబు, వేమగిరి లక్ష్మణరావు, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

పాయకరావుపేటలో

జాతీయ రహదారి పై జంక్షన్ వద్ద వైసిపి జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు దగ్గుపల్లి సాయిబాబా ఆధ్వర్యంలో చిక్కాల రామారావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు సమక్షంలో కేక్ కట్ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పాలు,, రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి లంక సూర్యనారాయణ, జగతా శ్రీను, ఇసరపు తాతారావు, పల్యాల లచ్చబాబు, బొడ్డ శ్రీదేవి, సీతారత్నం, కొప్పిశెట్టి రామ్మోహన్, ఫిరాది రాజు, తుమ్మలపల్లి సతీష్, నెలపర్తి నాగరాజు, కొంకిపూడి రామకృష్ణ, జొన్నకూటి సూరిబాబు, గుల్ల నాగు తదితరులు పాల్గొన్నారు.

సత్యవరంలో

మండలంలోని సత్యవరం గ్రామంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్, వైసిపి పాయకరావుపేట మండల అధ్యక్షులు చిక్కాల రామారావు జన్మదిన వేడుకలు సత్యవరం గ్రామంలో వైసీపీ నాయకులు పాలపర్తి సతీష్, గూటూరు వెంకటేశ్వరరావు, తమర్సి గంగారావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు, అభిమానులు సమక్షంలో చిక్కాల రామారావు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సఖిలేటి రాము, ఎంపీటీసీ కొంతం నరేష్ (దివాణం), యగదాసు శేఖర్, నీలాపు బాలకృష్ణారెడ్డి, పిరమళ్ళ రామకృష్ణ, కుంద్రపు శ్రీను, వీరబాబు, దొరబాబు పాల్గొన్నారు.